# ఏడు ఆత్మలు

రచన: రెవ.కీత్ మిల్లర్



ప్రపంచ ప్రఖ్యాత దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి గారి
స్మృతిచిహ్నంగా ఈ పుస్తకము ముద్రించబడినది





అద్భుత దేవుని పాదాలు చెంత
చేరిన అతి ప్రియమైన నా ప్రధమ పుత్రుడు
డేవిడ్ రవికుమార్ జ్ఞాపకాలలో...
శ్రీమతి గ్రేస్ విజయ

# ఏడు ఆత్మలు



రచన:

**రెవ. కీత్ మిల్లర్**

అనువాదం:

**శ్రీమతి గ్రేస్ విజయ టియస్**

Yielding to the holy Spirit
Keith Miller

Translated by:
Mrs. Grace Vijaya Ts

First Edition : August 2011

For Copies
Philips Publications,
D.No.47-2-7, Lourdu nagar,
Gunadala,
Vijayawada - 520 004.

Printed at
Spandana Offset Printers
Vijayawada - 2.
Ph. 0866 -2430148



## ముందు మాట

నా రక్షకుడైన యేసుప్రభునకు వినయముతో నమస్కరించి కృతజ్ఞతలు అర్పిస్తున్నాను. తెలుగు ప్రజలమధ్య గణనీయమైన సేవలందించి, తన ప్రసంగాల ద్వారా అశేషాంధ్ర ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన ఆచార్య ఆరార్కేమూర్తి గారికి ఈ పుస్తకాన్ని అంకితం చేస్తున్నాను.

స్పందన మాసపత్రిక ద్వారా నా రచనలను అనేకులు చదివే భాగ్యమిచ్చిన ప్రభువును స్తుతిస్తున్నాను. ప్రధాన సంపాదకులుగా ఆచార్య ఆరార్కేగారు నా పుస్తకాలను స్పందన పాఠకులకు పరిచయం చేసారు. సంపాదకులు డా॥దేవ గారికి, స్పందన కార్యవర్గమునకు మరియు పాఠకులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు.

2010లో నా ప్రథమ కుమారుడు డేవిడ్ రవి ప్రభువు మహిమలో చేరగా నా జీవితం పరలోక ధ్యానంతో ప్రభు పరిచర్యలో అధిక సమయాన్ని వెచ్చించే కృప నిచ్చారు. బాధలు తప్పవు ధైర్యము తెచ్చుకో ,పరలోకంలో విశ్వాసి చేయలేని పని , భూదిగంత సాక్షాలు 2వ భాగము, బెన్ కార్సన్, ఈ తరంలో భూదిగంత సాక్షులు, మరియు ఏడు ఆత్మలు ,ఈ పుస్తకాలు నా నూతన రచనలు . www.uecf@.net ఈ వెబ్సైట్ ద్వారా జాషువ(ఫణి) పిల్లి గారు ప్రజా లోకానికి అందించిన రీతిని బట్టి పుస్తకరూపమును తెచ్చుటకు తమ అమూల్యమైన సలహాల నందించిన వారి సోదరులు శ్యామ్ పిల్లీ గార్కి నా కృతజ్ఞతలు. ఈ ప్రచురణలో సహాకరించిన దండల సోదరులు దేవసహాయం గారు, ఎఫ్రాయిమ్ గారు, డేవిడ్ గార్లకు నా కృతజ్ఞతలు.

ఈ ప్రచురణలకు ప్రోత్సహాన్ని అన్ని పుస్తకాలకు ఆర్ధిక సహాకారాన్ని అందించిన డా॥ ప్రభాకర్, హావీలా దంపతులకు, నా సన్నిహితురాలైన స్వర్ణకుమారి గారికి, నాకు కుమారుని ప్రేమనందించిన ప్రసాదు, భాను కుటుంబాలకు నా కృతజ్ఞతలు.

అన్ని వేళలానన్నాదుకుని దాదాపు 20 పుస్తకములకు చేయూత నందించిన నా

ప్రియమైన కుమార్తె డా॥ బ్యూలా ఆమె భర్త గారు డా॥హేమంత్ గార్లను ప్రభువు నిండుగా దీవించాలని నా ప్రార్థన.

DTP చేయుటకు సహాకరించిన నా ప్రియమైన కుమార్తెలు ఐచ.ఎవాంజలిన్ (మస్తాన్‌బి) పుష్ప గార్లకు కృతజ్ఞతలు.నా పుస్తక పరిచర్యలో ప్రేయర్ సెల్ బృందము వారు బంధువులు,స్నేహితులు, శ్రేయోభిలాషులందరికి ప్రభువు నామములో వందనములు. సర్వవేళలా నా తోట్టువులు పెద్దన్నయ్య పీటర్ సింగ్ గారు, వారి ముగ్గురు కుమార్తెల కుటుంబాలకు, సుధాకర్ అన్నయ్య, వసంతక్క, చెల్లి కృప, దేవానంద్‌బాబు, చెల్లి శశి కుటుంబాలన్ని నా దుఃఖసమయలలో, నా కన్నీరు తుడిచి ప్రభువు సేవకై ప్రోత్సహించి నందుకై దేవునికి స్తోత్రములు చెల్లిస్తున్నాను.

చివరిగా ప్రభువు రాకడ సిద్ధపడుటకు కావలసిన ఆత్మీయ హెచ్చరికలు అందించిన రచయిత మిల్లర్ గారికి ధన్యవాదములు. ఈ విలువైన అనుభవాలు చదువరులకు ఆత్మీయంగా ఉజ్జీవం కలుగజేయగలవని నా ఆకాంక్ష. దేవుడు తెలుగువారికిచ్చిన కానుక ఆచార్య ఆరార్కే గారిని బట్టి మరోసారి ప్రభువును స్తుతిస్తున్నాను. దైవజనులు ఆచార్య ఆరార్కే గారి స్మృతి చిహ్నంగా ప్రచురించబడుతున్న ఈ పుస్తకము అనేకులను ప్రభుని సేవించే వారినిగా మార్చాలని నిండు మనస్సుతో దేవున్ని ప్రార్థిస్తున్నాను.

సదా ఆయన సేవలో

మీ సోదరి

**గ్రేస్ విజయ**

# UNITED TELUGU CHRISTIAN FELLOWSHIP OF VIRGINIA

**3236 Sydenham Street, Fairfax, Virginia - 22031**
**Phone: 703-343-5310    www.UTCFVA.org**




Dear Aunty Grace,

We are glad to know about publishing your yet another book in your series of publications. On behalf of the United Telugu Christian Fellowship of Virginia (www.UTCFVA), I would like to congratulate you on the release of your new book - **Seven Spirits**.

More delighted to know that you are dedicating this book to our beloved Acharya Rayasam Radha Krishna Murthy (**RRK Murthy**) garu, who was promoted to glory on 15th July, 2011. RRK garu, as he was fondly referred, was a great servant of God in this generation. Even before the existence of Televisions, his spiritual messages through Vishwavani Radio programs have touched many lives. We always remember the blessed time we had with RRK Murthy garu as a Speaker during the 2nd Annual Christian Family Conference in Virginia. We thank God for his life and for all the wonderful work he had done for the glory of God.

Furthermore, we are excited to know that this book gets released on the august occasion of our 5th Annual Christian Family Conference in Virginia. We consider this a great privilege and honor!

You and your ministry is a blessing not only to the family but also to many fellow believers and those who are young in the saving knowledge of our Lord and Savior Jesus Christ. All over the world, many people are blessed through your books. We praise God for the website www.uecf.net which facilitates reading all your valuable books on-line. I believe this book will spiritually benefit many and bring glory to His name.

We commend your never tiring efforts to spread the Gospel through the unique ministry!

We pray that God will strengthen you and the ministry and use you mightily in His vineyard.

Syam Pilli

July 26, 2011

స్పందన
ఆధ్యాత్మిక మాసపత్రిక
ఇ.యస్.ఐ.హాస్పటల్ రోడ్, గుణదల, విజయవాడ - 2
ఫోన్: 0866 - 2456547, సెల్: 9490113300



డా॥ దేవ దండల

## అజరామరం ఆచార్య ఆరార్కే గారి కీర్తి




శ్రీమతి గ్రేస్ విజయ గారి నూతన ప్రచురణ ఏడు ఆత్మలు తెలుగు ప్రజల ప్రియతమ దైవజనులు ఆచార్య ఆరార్కే గారి స్మృతికి చిహ్నంగా ప్రచురించటం ఎంతో సంతోషించ దగిన విషయం.

శ్రీమతి గ్రేస్ విజయ గారి రచనలను, ఆధ్యాత్మిక గ్రంధాల ప్రచురణ సేవలో వారి ఆసక్తిని దైవజనులు ఆచార్య ఆరార్కే గారు అభినందించేవారు. వారి వ్యాసాలను స్పందన మాసపత్రికలో ప్రచురించడం ద్వారా అనేకులు ఆ పుస్తకాల ద్వారా మేలు పొందారు. శ్రీమతి గ్రేస్ విజయ శ్రీ సుందరరావు దంపతులిరువురూ మంచి గ్రంధాలను సేకరించి ప్రచురించటం నిజంగా మనమందరమూ అభినందించదగిన విషయం.


ఈ ప్రశస్త సేవలో సహకరించే వారి కుమార్తె డా॥ బ్యూలా, అల్లుడు గారు డా॥ హేమంత్ గార్లకు ప్రత్యేక అభినందనలు. సోదరి గ్రేస్ విజయ గారి రచనలు ప్రపంచానికి వెల్లడి చేసే



వెబ్‌సైట్ ఎప్పకప్పుడు చేరవేసే UECF అధ్యక్షులు సోదరులు జాషువా పిల్లి, సోదరి రచనలను ఎంతో అభిమానించే సోదరులు UECF నిర్వాహకులు శ్యామ్ పిల్లి గార్లకు ప్రత్యేక అభినందనలు, వారికి మా శుభాకాంక్షలు.



2008 సం॥రంలో సోదరులు జాషువా పిల్లిగారు ఆచార్య ఆరార్కే గారికి అమెరికాకు ఆహ్వానం పంపారు. అమెరికన్ కన్సులేట్ వారు దైవజనులకు 10 సం॥రాల వీసా ఇచ్చారు. మేము అమెరికాలో ఉండగా అక్కడ ఉన్న తెలుగు సోదరసోదరీలు మా యెడల చూపిన ప్రేమ అంతా ఇంతా కాదు. ప్రత్యేకించి UECF ఆధ్యాత్మిక కుటుంబం మమ్ములెంతో ప్రేమించి అక్కున చేర్చుకున్నారు. అమెరికాలో డా॥ హేమంత్, బ్యూలా గారింట్లో మేము స్వీకరించిన ఆతిథ్యం మరచిపోలేనిది. మరో మారు ఈ ప్రియులందరికీ పేరు పేరున వందనాలు.



దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి నాయన గారు 2011 జులై 15వ తేది సా॥ సుమారు 3 గంటల ప్రాంతంలో ఈ లోక యాత్ర ముగించి ప్రభువు సన్నిధికి చేరారు. 17వ తేది ఆదివారం సా॥ 4 గంటలకు హైదరాబాద్‌లోని నారాయణగూడ, సమాధుల తోటలో శ్రీమతి వరలక్ష్మి మూర్తి గారి సమాధి ప్రక్కనే సమాధి చేశారు. శ్రీమతి వరలక్ష్మి మూర్తి గారు 2009 డిసెంబరు 24 న ప్రభువులో నిద్రించారు.




1928 ఫిబ్రవరి 29 తేదిన గుంటూరు జిల్లాలోని గోవిందపురం అనే గ్రామంలో రంగనాయక శర్మ, కామేశ్వరమ్మ గార్ల కనిష్ట కుమారుడు ఆరార్కే గారు జన్మించారు. ఆరార్కే పూర్తి పేరు రాయసం రాధాకృష్ణమూర్తి. ఓ నిష్టగల బ్రాహ్మణ కుటుంబంలోనుండి వీరిని రక్షించిన దేవాదిదేవుడు ప్రభువైన యేసు క్రీస్తుకు కోటానుకోట్ల స్తుతులు స్తోత్రములు సమర్పిస్తున్నాము.

ఆరార్కే గారికి మిషనెరీలకు తెలుగు నేర్పించే టీచర్‌గా ఉద్యోగం దొరికింది. యోహాను సువార్త ఆరార్కే గారికి ఇవ్వబడిన వాచక పుస్తకం. క్రైస్తవ్యం అంటే ఆరార్కే గారి ఉన్న ద్వేషాన్నిబట్టి బైబిల్లో ఉన్న తప్పులన్నీ సేకరించి ఈ క్రైస్తవులతో వాదించాలి, అనే ఉద్దేశ్యంతో బైబిలు చదవటం ప్రారంభించారు. అయితే తన చేతుల్లో ఉన్నది సర్వశక్తి కలిగిన దేవుని వాక్యం. 'బైబిల్లో ఉన్న తప్పులను పట్టుకోవాలని బైబిలు చదవటం ప్రారంభిస్తే, తన జీవితంలో ఉన్న తప్పులన్నిటిని, జన్మ, కర్మ పాపాలన్నిటిని బైబిలు ఎత్తి తనకు చూపింది' అని ఆరార్కే గారు అనే వారు.

ప్రభువైన యేసు క్రీస్తును ఆ విధంగా వారు వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. జీవితంలో నిజమైన శాంతి సంతోషాలను అనుభవించారు. ప్రభువును అంగీకరించిన మొదటి రోజుల్లో శ్రీమతి ఆరార్కే సువార్త ఎంతో వ్యతిరేఖించారు. నాలుగు సం॥రాలపాటు ఆరార్కే గారు ఎంతో గడ్డు సమయాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. అయితే చివరకు దేవుడే గెలిచాడు. ఒకానొక రోజు సువార్త సభలనుండి వస్తూ వుంటే శ్రీమతి మూర్తి గారు ఎదురుగా వెళ్లి 'ఏమండీ, నేను కూడా మీ దేవుణ్నే నమ్ముకున్నాను' అని తన రక్షణ అనుభవాన్ని ఆరార్కే గారికి చెప్పింది. అంతే ఆరార్కే గారు వీధిలోనే మోకరించి దేవునికి స్తుతులు సమర్పించారు. తదాదిగా సేవలో ఎన్నో ప్రాంతాలు తిరిగి





అలుపెరుగని సేవ ఈ దంపతులిరువురూ చేశారు.

ట్రాన్స్ వరల్డ్ రేడియోలో దాదాపు 30 ఏళ్లు ఆదికాండం నుండి ప్రకటన గ్రంథం వరకూ వచనం వెంబడి వచనాన్ని వ్యాఖ్యానిస్తూ దేవుని వాక్యాన్ని బోధించిన ఘనత ఆచార్య ఆరార్కే గారిది. ప్రభువు చిత్త ప్రకారం, మరో ఐదు సంవత్సరాలు అంటే 2016 వరకూ ఆరార్కే గారి సందేశాలే రేడియోలో వస్తాయని TWR స్టేట్ కోఆర్డినేటర్ సోదరులు బాబ్జి గారు చెప్పారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న ప్రతి క్రిస్టియన్ టి. వి ఛానల్ ఆరార్కే గారు వందలాది ప్రసంగాలు రికార్డు చేశారు. ఆరాధన, రక్షణ, వెలుగు ఛానల్స్ వారి ప్రసంగాలను ప్రసారం చేస్తూనే ఉన్నాయి. అలాగే వెబ్ సైట్స్‌లో ఎప్పుడయినా మీరు ఆరార్కే గారి కార్యక్రమాలను వీక్షించవచ్చు.

దేవుడిచ్చిన దర్శనంతో 1976లో ఆచార్య ఆరార్కేగారు ప్రారంభించిన మాస పత్రిక ప్రతి నెలా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనేక తెలుగు కుటుంబాలను దర్శించి ఆధ్యాత్మిక ఆశీర్వాదాలు పంచి ఇస్తోంది. 1990 నుండి స్పందన మాస పత్రిక పరిచర్యను నాకు ఆరార్కే గారు అప్పగించారు. ప్రభువు రాకడ వరకూ ఈ పరిచర్య కొనసాగాలని, ప్రతి

నెలా దాదాపు లక్షమంది తెలుగు క్రైస్తవులు ఈ పత్రిక చదవాలని ఆరార్కే గారు ఆశించారు. వారి దర్శనం, భారం ఎంతో గొప్పది. మీరు కూడా తప్పక స్పందన చదవాలని మనవి. ఓ శాంపిల్ కాపి కావాలంటే ఈ రోజే మా అడ్రసుకు వ్రాయండి లేదా ఇమెయిల్ చేయండి.

ఆంధ్రప్రదేశ్‌లో ఆరార్కే గారు దర్శించని గ్రామాలు తక్కువంటే అతిశయోక్తి కాదను కుంటారు, ప్రసంగ వేదికలనుండి లక్షలాదిమంది ప్రజలకు ఆయన ముఖాముఖిగా వాక్య సందేశాలను అందించారు. గ్రామాలకు వెళ్లటానికి వారు బస్సు, ఎద్దులబండి, ఆటోలాంటి చిన్న వసతులనైనా సంతోషంగా వినియోగించేవారు. ఎలాంటి పరిస్థితికైనా ఇట్టే సర్దుకు పోయేవారు.

వారి కలం నుండి ఎన్నో ఆధ్యాత్మిక గ్రంథాలు వెలువడినాయి. వారి రచనలు ఆణిముత్యాల్లాంటి పాటలు ఎన్నో రికార్డు చేయబడి బహుళ ప్రాచుర్యం పొందాయి.

ఇంతటి ఘనకీర్తి కలిగిన ఆచార్య ఆరార్కే గారు 'ఇక్కడ' ఈ లోకంలో లేరు గాని 'అక్కడ' పరలోకంలో ప్రభువు సరసన ఆనందిస్తున్నారు.

ఆరార్కే గారికి నలుగురు సంతానం. ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు. అందరికీ వివాహాలయ్యాయి. ఆరార్కే గారి జ్ఞాపకార్ధ సభలో ఆరార్కేగారి చిన్న కుమార్తె శ్రీమతి మెగూమి ప్రసన్న సందేశం అనేకమందిని ఆకర్షించింది. ఆరార్కేగారి భౌతిక కుటుంబం కోసం, ఆధ్యాత్మిక కుటుంబం కోసం ప్రార్ధించాలని మనవి.


దేవునికే సమస్త మహిమాప్రభావాలు కలుగును గాక!

**క్రీస్తునందు సేవలో మీ సోదరుడు**


Eva. Dr. Devasahayam Dandala

Spandana Spiritual Magazine<br>
ESI Hospital Road, Gundala<br>
Vijayawada 520004, AP India<br>
Ph. (0866)2456547<br>
Mobile : 949 011 3300, 994 833 5222<br>
Email: devadandala@gmail.com<br>
Web: www.rrkmurthy.com / www.devadandala.org

రచయితలు శ్రీమతి గ్రేస్ విజయ మరియు శ్రీ సుందర రావు గార్లు





శ్రీమతి గ్రేస్ విజయ మరియు శ్రీ సుందరరావు గార్ల కుమార్తె డా॥బ్యూలా, అల్లుడు డా॥ హేమంత్ కోదూరి వారి సంతానమైన సోనాలీ, సోహన్‌లతో దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి గారు

UECF నిర్వాహకులు శ్రీ డా॥ శ్యామ్ పిల్లి గారి కుటుంబముతో దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి గారు






దుబాయిలో దైవజనులు గంటా దేవానంద్ బాబు దంపతులతో
దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి గారు

వర్జీనియా ఫ్యామిలీ కాన్ఫరెన్సులో డా॥ దేవ, శ్రీ శ్యామ్ పిల్లి గార్లతో దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి గారు






అమెరికాలో డా॥ డేవిడ్ చిగురుపాటి గారు మరియు UECF బృందంతో
దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి గారు డా॥ దేవ గారు

ఆచార్య ఆరార్కే గారి 80వ జన్మదినోత్సవ వేడుకలో శుభాకాంక్షలు తెలుపుతున్న విశ్వవాణి బృందం






UECF న్యూజెర్సీలో శ్రీమతి గ్రేస్ విజయ మరియు శ్రీ సుందరరావు గార్లు వ్రాసిన పుస్తకాలను ప్రార్థనతో విడుదలచేస్తున్న దైవజనులు ఆరార్కే మరియు డా।। దేవ దండల

UECF అధ్యక్షులు శ్రీ జాషువా (ఫణి) పిల్లి దంపతులతో దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి గారు









వర్జీనియా క్రిస్టియన్ ఫ్యామిలీ కాన్ఫరెన్స్‌లో దైవసందేశమిస్తున్న
దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి గారు డా॥ దేవ గారు

ఆచార్య ఆరార్కె మూర్తి గారి 80 జన్మదినోత్సవ వేడుకలో డా॥ దేవ గారు & స్పందన బృందం





పాలకొల్లులో జరిగిన మహాసభలలో దైవజనులు ఆచార్య ఆరార్కె దంపతులను సన్మానిస్తున్న పాస్టర్ పి.గాబ్రియేలు దంపతులు

విజయవాడ మహా సభలలో దైవజనులు ఏసన్న గారితో దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి గారు





దుబాయిలో జరిగిన మహాసభలలో అపో॥లివింగ్ స్టన్ గద్దె గారితో దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి గారు

ఆచార్య ఆరార్కే గారి 80వ జన్మదినోత్సవ వేడుకలో డా॥ దేవ,
పాస్టర్ విఆర్కే, పాస్టర్ యేసు పాదాలు, పాస్టర్ ప్రభాకర్ గారు



ఆచార్య ఆరార్కే దంపతులు






దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తి గారి కుటుంబము రెండవ కుమార్తె జోత్స్న,
ఏకైక కుమారుడు పృధ్వీరాజ్ కోడలు గిరీజా చిన్న కుమార్తె ప్రసన్న పెద్ద కుమార్తె విజయ

# కీత్ మిల్లర్

ఉజ్జీవ జ్వాలతో దేవుని సేవిస్తున్న దైవజనుడు కీత్ మిల్లరు. స్టేండ్ మినిస్ట్రీస్ నిర్వాహకుడు. పరిశుద్ధాత్మ అభిషేకమును పొందిన మిల్లరు పరిచర్యలో సూచక క్రియలు అద్భుతాలు జరుగుతున్నాయి. ఈ పరిచర్యలో అనేకులకు ఆత్మీయ తర్ఫీదును ఇస్తూ ఎన్నో ఉజ్జీవ సభలను నిర్వహిస్తూ అమెరికాలో టెక్సాస్ ప్రాంతంలో నివసిస్తున్నారు. ఈ తరంలో జీవించువారికి జీవిత పరమార్ధన్ని బోధిస్తూ రాబోవు తరాలు ఆత్మీయంగా మేలుకొల్పుతో క్రీస్తును వెంబడిస్తూ క్రీస్తురాజ్య వారసులు కావాలను కాంక్ష గలవారు.

ప్రతి వ్యక్తి జీవితంలో ఏడాత్మల అనుభవాలు  కావాలని దేవుడు దర్శనముల ద్వారా వివరించారు. దీపస్థంభ మధ్య దీపమే ఆయన సన్నిధి. ఆయన సన్నిధి బుద్ధి, అవగాహన, అలోచన, బలము, జ్ఞానము, దేవుని యందలి భయం, ఈ దీపస్థంభం మనలో నిలిచియుండాలి. అవధులులేని ఆత్మాభిషేకాన్ని నిండిన వీరి రచన Yielding to the holy Spirit  తెలుగులో ప్రత్యేక పుస్తకము ముద్రణకు సిద్ధమగుట ప్రభువు కృప. ఈ పుస్తకంలో భావాలు దైవ చిత్తన్వేషణ కల్గించి జీవితంలో సూర్పినిచ్చి జీవితానికికొక అర్ధవంతమైన సమర్పణను కలిగిస్తాయి.

మిల్లరుగారి బాల్యము అమాయకంగా ముగిసింది. క్రీస్తును పిలుపు ఎరుగని అమాయకునిగా జీవించాడు. మూడు తరాలుగా త్రాగుబోతులనుగా నున్న కుటుంబీకులు మధ్య పెరిగారు. దేవుని మహాకృప అయనను గుర్తించింది.

యవ్వనంలో మిల్లర్ భార్యకు మరణకరమైన వ్యాధి సోకింది. తన కారులో కూర్చొని ఏడుస్తూ యేసును తలంచుకున్నాడు. దిక్కుతోచని స్థితిలో క్రీస్తు స్వస్థత

కోరాడు. ఒకవేళ క్రీస్తు అతని భార్యను బ్రతికిస్తే క్రీస్తునే వెంబడిస్తానని వాగ్దానం చేస్తూ సమర్పణా ప్రార్థన క్రీస్తు అతని మొరను విన్నాడు. నీవు మొఱ్ఱపెట్టుము నను నీకు ఉత్తరమిస్తానన్న చిన్నమాట మిల్లరుకు జ్ఞాపక ముంది. అద్భుతంగా భార్య స్వస్థత పొందుట ద్వారా తను క్రీస్తుతో చేసిన నిబంధన మేరకు క్రీస్తు అనుచరునిగా జీవించుట ఆరంభించాడు.

రక్షణానుభవంతో క్రొత్త సంతోషంతో విశ్వాసయాత్రను 1989 సంవత్సరంలో ఆరంభించాడు. ఇక అద్భుతానుభవాలు దర్శనాలు సందేశాలు వెంబడించాయి. ఆ దినాల్లో ఆధ్యాత్మిక తపనతో అగ్ని నాలుకల రూపంలో మనుష్యులపై వేంచేయగా అన్యభాషల అనుభవాన్ని చవిచూచాడు. ఆ అభిషేకం మిల్లరు జీవితాన్ని మార్చింది. నమ్మలేని నిజాలు జరుగుట ఆశ్చర్యపర్చాయి. స్వస్థతలు అద్భుతాలు సంభవించాయి.

తొమ్మిది ఆత్మఫలాలు మూడుమూళ్ళుగా విభజిస్తే ప్రేరణ వల్ల ప్రత్యేకతల వల్ల ఆత్మశక్తిల వల్ల మూడు విభాలుగా జరిగే స్పష్టమైన అనుభజ్ఞానాన్ని పొందాడు. సాక్షము అనుభవాలన్నీ వినువారిలో పరిశుద్ధాత్మ జ్వాలను రగిలించి జీవజలాలకైన తృష్ణను అనేక దేశాలలో ఆయన సేవ విజయ వంతంగా సాగుతుంది. 1994 నుండి లోతైన అనుభవాలందుకున్నారు. 2002 నాటికి ఉజ్జీవం పంచుటకై పాఠశాలను స్థాపించుట దైవదర్శనాల సమృద్ధితో ప్రతిపక్షం క్రీస్తు ఉనికిని అనుభవంతో కల్గి సాగిపోతున్నారు.

ఒక ఆరాధనలో మిల్లరుగారు ధ్యానంలో ఉన్నారు. చాలా ఎత్తుగా బలంగానున్న దేవదూత ప్రత్యేక్షమైంది. ( యెహోవా : 2:9 ) ఆ ఉనికి చాలా గంభీరంగా నిలిచింది. నీ నోరు తెరువుము ఇది తినుము ఆజ్ఞగా బిగ్గరగా అరచి చెప్పాడు. నోటికేదో తగిలింది మౌనంగా తినసాగాడు. ఈ వింత ఏమిటోనని ఆలోచిస్తూ గమనించగా అది ఒక పుస్తకపు చుట్టవెంటనే అర్థం చేసుకొని (ప్రకటన : 10:8) బైబీలు గ్రంథం తెరిచాడు. యెహెజ్కేలు, యిర్మియా గార్లకు దేవుడిచ్చిన అనుభవమిదేనని స్పష్టంగా గ్రహించాడు. "నోరు తెరిచి నేనిచ్చు దానిని భుజింపుము. ఈ గ్రంథము భక్షింపుము. ఈ గ్రంథము భక్షించి ఇశ్రాయేలీయులకు ప్రకటింపుము. అది తేనే కంటే మధురముగా వుంది.

ఈ అనుభవాన్ని జీర్ణించుకొనేలోగా మరొకసారి దూత ప్రత్యక్షత పొందాడు.

అది 2002 సెప్టెంబరు నెల తెల్లవారు ఝూమున 3గంటల సమయంలో మిల్లరు అకస్మాత్తుగా మెళుకువ వచ్చిచూచాడు. దైవదర్శనం రాబోతుందా? అనే భావం కల్గిస్తుంది. ఆఫీసులో ప్రవేశించిన క్షణంలో ఆప్రాంతమంతా వింత ప్రశాంతతతో నిండిపోయింది. పరిశుద్ధ సన్నిదిగా తోచింది. మోషె మండుచున్న పొదవద్ద దేవుని వాక్కు ప్రత్యేక్షమైన రీతిగా తెలియకుండా తన చెప్పులు విప్పాడు.

గతంలో పుస్తకం తిను అని ఆజ్ఞాపించిన దూత మరలా కన్పించింది. అది దర్శనం కాదు ప్రత్యేక్షంగా కళ్ళకు ముందు వ్యక్తిగానిలిచినట్లు గ్రహించాడు. అతని ముఖంలో నవ్వులేదు. దురుసుగా తలుపు తట్టిన శబ్ధం చివరకు మెల్లగా మిల్లరును చేరాడు ఒక్కసారిగా మిల్లరు అత్యానంద భరితుడయ్యాడు.

దేవుడు ఏదైన సందేశాన్ని తన కర్తవ్యాన్ని బోధిస్తాడని ఆశించాడు. తెలియని రీతిగా ఉచ్చరింపశక్యము గాని మూల్గులతో విజ్ఞాపన ప్రార్ధన ఆరంభమై "ప్రభు నాజీవితము నీకేనయ్యా నీస్వరూపంలోకి మలిచి నీవే వాడుకో దేవా నన్ను ఏమి చేయాలని కోరుతున్నావో తెల్పండి" అన్నాడు. ఒక్కసారిగా కళ్ళముందు సినిమా తెర కన్పించింది. ప్రభువు అనేక ప్రాంతాలు చూపించారు. కనీసం 1గంట వివరణగా పరిశుద్ధాత్ముడు అనేక ఆత్మీయ మెళుకువలను భవిష్యత్తు విషయాలను బోధించారు. మిలరుకు కాస్త ధైర్యము వచ్చింది. "పరిశుద్ధాత్మగా మీరు బోధించిన ప్రతి విషయము గ్రహించానండి. మరి ఆ దూత ఎందుకు వచ్చాడో తెలియుట లేదండి" అంటూ సూటిగా ప్రశ్నించాడు.

అతి వినయంతో మిల్లరు జవాబుకై వేచియుండగా ఇదిగో చూడు ఆ దూత రెండు చేతులపై ఏదో వ్రాత వుంది. చూడు అని వినిపించింది సరిగా ఎదురుగా పెద్ద దూత నిలిచి వున్నాడు. అతని రెండు చేతులపై ఆకృతి, బలము మిల్లరుకు అర్ధమైన సత్యమేమనగా మిల్లరు ఆత్మీయజీవితంలో క్రొత్త ఆకృతినిచ్చి బలంగా వాడుకోగలరు స్వరం విన్పించింది. అంతలో తిరిగి "నీ ఆత్మీయ జీవితంలో మరొక మెట్టు నీవు అధిరోహిస్తున్నావు. ఆత్మాభిషేకము నీకు తగిన ఆత్మస్థైర్యాన్ని బలానిస్తుంది. నీవిక బలహీనుడవు కావు వెంటనే తనలో వెయ్యి ఏనుగుల శక్తి ఆవరించింది.

అంత్యరపురుషుడు బలపడ్డాడు. దేవుడిచ్చిన ఆత్మాభిషేకముతో అత్మీయ

పరిణతలో క్రీస్తు కొరకు మంచి సాక్షులుగా ఉండాలని మిల్లరు దృఢంగా భావించాడు. మిల్లరు నిరంతర ప్రార్థన ఒక్కటే " ప్రభువు పరిశోధించి నా హృదయాన్ని చూచి ఆయాసకరమైన మార్గాలన్నీ తొలగించండి. స్వశక్తిచే ఆధారపడక సంపూర్ణంగా దేవునిపై ఆధారపడు కృపనియ్యండి. అని ప్రార్థించాడు.

2002 సెప్టెంబరులో దైవవాక్యాన్ని భోధించుటకై ఆహ్వానం వచ్చింది. ఆ దినం కొరకు వాక్యంతో సిద్ధపడుచుండగా పరలోకం తెరవబడుట గొప్ప మహిమతో సర్వశక్తివంతుడను ప్రభువు తెల్లనికాంతిలో ఠీవిగా ధవళ సింహాసనాసినుడిగా నుండి దర్శనం చూచాడు. తన్మయత్వంలో ఆరాధించుట ఆరంభించాడు. ఆ గొప్ప దివ్యానుభూతి మాటలలో వర్ణించలేనన్నాడు. ఊపిరి ఆగిపోతుందా! అని భావించాడు ఒక దూత చేతిలో ఒక కవరు ఉండుటను చూచాడు. క్రీస్తు దూతతో సందేశమిచ్చాడు. "ఇదిగో ఈ కవరు మిల్లరు చేతి కందించాలి. ఆ కవరు గాలిలో ఎగిరిపోతుంది. దూత వెంటనే అందుకుంది.

కవరును మిల్లరు చేతికిచ్చింది. ఆ కవరులో రెండు బైబిలు రెఫరెన్స్‌లు వ్రాయబడియున్నాయి. ప్రకటన 4:5, యెషయా 11:2 ఏడు దీపాలుగల దీపస్థంభంలో ఏడు ఆత్మలను వివరణ ఉంది. ఏడు ఆత్మలను సూచించే ఆ అనుభవాలన్నీ విశ్వాసి జీవితంలో సమృద్ధిగా పొందుకోవాలని అనేకులకు బోధించుట తన బాధ్యతగా ప్రభువు దూత ద్వారా తెలియజేయుట గ్రహించాడు. తన పుస్తకంలో వివరంగా వర్ణించారు. వారి భావంలో ప్రతి విశ్వాసి జీవితంలో క్రీస్తు కొరకు దుప్పినీటి వాగుల కొరకై తపించే తపన కావాలి. పసిపిల్ల ఆకలితో తల్లి రొమ్మును కొరకు అందుకోవాలన్న ఆశ కావాలి. ఆశించిన రీతిగా సహనంతో ఏడు ఆత్మలను గూర్చి గ్రహించాలి. "మనకైతే దేవుడు వాటిని తన ఆత్మవలన బయలు పర్చగలరు. ఇక్కడికి ఎక్కిరమ్ము ఇక మీదట జరుగవలసిన వాటిని నీకు కనపరిచెదను నేను'' ఆత్మవశుడనైతిని యోహాను పరలోక (ప్రకటన 4:1) దర్శనాల్ని చూచిన రీతిగా మిల్లరు జీవితంలో ఎన్నో దర్శనాలు చూచు కృప ప్రభువిచ్చారు.

ఒక రోజు పాస్టరు గారింట్లో ప్రార్థనా సమవేశంలో ఒక స్త్రీ ఒక కేసెట్టు నందించింది. ఆ దైవజనునికి మిల్లరు గార్కి పోలికలున్నాయి చూడండి. అని చెప్పగా

విడియో చూడగా ఆత్మాభిషేకంలో ఆ భక్తుడొక స్త్రీతో నీకు ఆత్మాభిషేకం కావాలా? అని ప్రశ్నించుట మిల్లరు చూచాడు ఆత్మను కోరితే పొందగలమా? అనే ఆశతో ఆ తర్వాత రెండు సంవత్సరాలు ఆత్మాభిషేకం కోసం కనిపెట్టి ప్రార్థించేవాడు. (నిర్గ :33:14 ) "నా సన్నిధి నీకు తోడుగా వచ్చును ఆ మాట ధైర్యం కల్గించాయి. కీర్తనలు 63లో భావము తన దినచర్య మారింది. నీ బలము ప్రభావములను చూడవలెనని ఆశతోడనీ కొర్కకై దాహమొంది నాశరీరము కృషించుచునది ప్రభూ అని ప్రార్థించాడు. 1994వ సంవత్సరంలో మార్చినెలలో దైవవాక్యాన్ని చదువుచుండగా ప్రభూ నాకు నీ శక్తి కావాలి. డూనామిస్ శక్తి అనగా అద్భుత కార్యాలు చేయుశక్తి కోరాడు.

అదే రోజు కేసెటులో దైవజనుని ప్రసంగము విన్నాడు. ఒక కుంటి బాలుడు అద్భుత స్వస్థత కళ్ళరా చూచాడు. ఆ భక్తుడు కన్నీటితో దేవుని స్తుతించుట చూచి ఆ భక్తునివంటి జీవితము నాకు కావాలనే తపన ఆరంభం కాగా మిల్లరు టివిని చూస్తూ ఉండగా అద్భుతం జరిగింది. ఆ టివి ప్రసంగీకుడు మిల్లరును చూస్తూ టివీ చూస్తున్న యవ్వనుడా నీవు ఎంతో ఆశతో నా వంటి ఆత్మాభిషేకం కావాలని తపిస్తున్నావు. నీవు కోరిన అనుభవాన్ని యేసు నామములో పొందగలవు. ఆమెన్ అన్నాడు.

ప్రతి ఉదయం 5:30 నిమిషములకు ఒకరికి తెలియకుండా భార్యభర్తలు టి.వి.లో ఆ భక్తుని ప్రసంగాలు వీక్షించేవారు. సరిగ్గ కొద్ది రోజుల్లో డల్లాస్‌లో ఈ స్వస్థతవరము గల భక్తుని కూటములు జరుగుచున్నాయి. ఆ మీటింగు వారి ప్రార్థన పార్టనర్లుగా నున్న వారికని తెలుసుకొని ప్రార్థన చేసుకొని వారిని సంప్రదించుటకు ప్రత్యేక ఆత్మ కుమ్మరింపు కావాలనే ఆశతో భార్యబిడ్డలతో మిల్లరు ప్రయాణమయ్యాడు. అతి కష్టముపై మూడవ వరసలో సీట్లు సంపాదించి ఆరాధనలో పాల్గొన్నారు. చక్రాల కుర్చీలో వచ్చిన కుంటివారు గ్రుడ్డి మూగ, చెవిటి వారు స్వస్థపడుట యేసు నామము మహిమ పర్చబడుట చూచాడు. బోధికుని స్వరం గంభీరంగా పలికింది స్వస్థతాద్భుతాలు జరుగు పరిశుద్ధాత్మ ప్రవాహం ప్రహిస్తుంది. ఆ ప్రవాహంలో మునిగి ఆత్మాబిషేకానుభవంతో సాక్షులుగా జీవించండి.

మిల్లరు మనస్సులో చిన్న ఆశ జనించింది. ఆ భక్తుడు నన్ను సమీపించి నా తలపై చేయి పెట్టి ఆత్మకై ప్రార్థిస్తే నాకు చాలు ప్రభూ అని మెల్లగా ప్రార్థించాడు.

అంతలో ఆత్మకోరు వారు వేదిక మీదికి రండి అనే ఆహ్వానంతో ఒక్క గంతులో వేదిక చేరిన మిల్లరుకు తల్లిమాట గుర్తుకు వచ్చింది. ఎన్నడూ దురుసుగా ప్రవర్తించకు మృదువుగా ప్రవర్తించు. ఆ క్షణంలో మెడను ఎవరో తాకినట్లుంది. ఎవరో బకెట్టు నిండుగా నూనెను తలపై కుమ్మరించిన అనుభవం పొందాడు. శరీరమంతా పులకింపుతో నిండింది.

ఆ తర్వాత ప్రప్రథమంగా తన ప్రాంతంలో మిల్లరు జీవితంలో తన కుమారుడు జస్టిన్ కంటి స్వస్థత చూచాడు. ఆటల్లో బంతి కొట్టుకోగా కన్నుచూపు బలహీనమైయింది. ఆ కంటిలో నూనె ఉంచి ప్రార్థించాడు. క్రిందకి ఒరిగిన జస్టిన్ పూర్తి స్వస్థత పొందాడు. ఆ తర్వాత రోగులు ప్రార్థనకై వేచియున్నారు. అతని తల్లికోసం ప్రార్థించగా చేతివేళ్ళలో మంట మిల్లరు  తలను తాకి ఆ పిదప మిగిలిన వ్యక్తులను స్పష్టంగా తాకింది అనేకులలో స్వస్థత చూడగల్గి ప్రభువుని స్తుతించారు. మిల్లరు జీవితంలో ప్రార్థన ప్రతి విశ్వాసి ప్రార్థన కావాలి. నిన్నటి అభిషేకం నేటికి చాలదు. ప్రతిదినం నూతనముగా ప్రవహంచే దైవాభిషేకం కావాలి. ఆ శక్తి ప్రభావంతో ప్రజలకు సేవ చేయుటంలో నూతన అనుభవాలు అద్భుతాలు చేయు సామర్థ్యాన్ని ప్రభువులో పొందగలము.

క్రైస్తవం మతం కాదు దివ్య మార్గం. 30 నిమిషాలు ఆరాధించే పక్రియ కాదు దేవుని మహిమ పర్చే అనుదిన జీవితము. పరలోక గవినులను  తెరచి  పట్టజాలని అవధులు లేని అభిషేకాన్నివ్వగల దివ్య అనుభవం. 1996వ సంవత్సరం నాటికి మిల్లరు  ఆత్మీయజీవితంలో ఎన్నో ఉన్నత శిఖరాలందుకున్నాడు.

అంధకార శక్తులను ఎదిరించి వాటిని పారద్రోలు అనుగ్రహం పొందాడు. ఒక దేశంలో తర్జుమా చేయువ్యక్తి దురాత్మ పీడితునిగా గుర్తించి ప్రార్థించాడు. డాక్టర్లు స్వస్థత పర్చలేని రోగులు రాగా ఒకరికి దవడ ఎముక ప్రసంగము జరుగుచుండగనె ముఖంలో ఖాళీ భాగం పూడిపోయింది. అద్భుతాన్ని చూచిన వారు మరికొందరిని ఆహ్వానించగా గొప్ప ప్రార్థనా శక్తి ద్వారా అనేకులు మేలు పొందారు. ఒక పాప కణితి మాయమయింది. ఆత్మ ప్రవాహం అర్థం కాసాగింది.

పౌలు, పేతురు జీవితంలో జరిగిన అద్భుత సేవానుభవాల్ని మిల్లరు క్రీస్తు శక్తితో

చేస్తున్నారు. సాధారణ జీవితాన్ని కొనసాగించు మిల్లరును దేవుడు ఎన్నుకొని అతని ఆశనిబట్టి దేవుడు అతన్ని ఆత్మలో నింపి సంపూర్ణ అభిషేకంలో క్రీస్తు సేవలో కొనసాగించి అనేకులకు ఆత్మీయ మేలులనిచ్చే మిల్లరు జీవితం విశ్వాసులకు స్ఫూర్తి కావాలి.

మిల్లరుకున్న ఆత్మీయ తపన ప్రతి విశ్వాసిలో కల్గినచో సాధనముగా మార గలరు. " దేవుని సంపూర్ణత యందు సంపూర్ణులు కావాలి. ప్రేమయందు వేరుపారి స్థిరపాడాలి. సమస్త భక్తులలో క్రీస్తు ప్రేమలోతుల్ని అంటే పొడవు, వెడల్పు లోతు గ్రహించాలి". ఎడతెగని ప్రార్థన మనలో కార్యసాధకమైన శక్తిని ఉత్పత్తి చేస్తూ ఊహించలేని దేవుని మహిమకు తలంచిన శక్తి కల్గిస్తుంది. ప్రతి విశ్వాసి ఆత్మీయనేత్రాలు తెరచి, వినగల చెవులను గ్రహించగల హృదయాన్ని పొందాలని మిల్లరు ప్రార్థన. ఈ పుస్తకాన్ని విశ్వాసంలో చదవాలి. విశ్వాసవీరులై గొప్ప సాక్షులుగా నిలవాలి. దేవునికి మహిమ ఆమెన్.

# మీడ్‌వెల్లీలో ఉజ్జీవము

మిల్లరు 1999 సంవత్సరములో పెన్సిల్వేనియాలో ఒక ప్రాంతాన్ని దర్శించారు. అతనికి ఆర్స్ బార్స్ అనే ప్రియమైన స్నేహితుని కలుసుకోవాలి.

“మిల్లర్, నీవు వచ్చి, ఉజ్జీవ సభలు నిర్వహించాలి. ఎందరో ఆత్మాభిషేకానికై వేచియున్నారు” అని అతడు ఆహ్వానించాడు. నిజానికి క్రీస్తు నిన్న, నేడు, నిరంతము ఏకరీతిగా ఉన్నాడు. నూతన నిబంధన కాలములో జరిగిన అద్భుతాలు, కపెర్నహోములో జరిగిన అద్భుతాలు మిల్లరు దర్శించు ప్రాంతంలో తప్పక జరుగుతాయని అతని దృఢ విశ్వాసము.

ప్రార్థన, సిద్ధపాటుతో మిల్లరు ఆ సభలను ఆరంభించారు. మొదటి మూడు దినాలు ప్రసంగించిన తర్వాత స్థానిక కాపరులు, “మిల్లర్, నీ ఆత్మాభిషేక అనుభవాలు మాకు చాలా ప్రోత్సాహకరంగా ఉన్నాయి. నీవు మాకు కావాలి. మరొక వారం మా మధ్య ఉండగలవా?” అని అడిగారు. గతంలో ఉజ్జీవ అనుభవం లేనివారై నేడు మిల్లరు సందేశాలపట్ల ఆసక్తి కనపరచి క్రీస్తు ఉనికిని, ఆయన సన్నిధి ప్రేమలను గూర్చి సంపూర్ణ అవగాహన కలుగునట్లు దేవుడు వారి హృదయాలను సిద్ధపరిచారు. మిల్లరు కాస్త సంశయించారు “నా భార్య పిల్లలను వదలి వచ్చాను. నేను మరొక వారం రోజులు మీతో ఉండుట అసాధ్యము” అన్నాడు గానీ, వారంతా చూపిన ప్రేమకు లోబడ్డాడు. అలా వరుసగా మూడు వారాలుగా పరిచర్య అద్భుతరీతిగా కొనసాగింది. జనాలు విపరీతంగా వచ్చారు. అద్భుత స్వస్థతలు చూచిన సాక్షుల ప్రభావంవల్ల 12 దేశాల నుండి 80 పట్టణాల నుండి విభిన్న శాఖలవారు హాజరయ్యారు.

అసాధారణ అద్భుతాలు సూచక క్రియలు స్వస్థతలు ప్రభువు మహిమార్థం ఆశ్చర్యంగా ప్రభువే నడిపించారు. ఎన్నడూ చర్చి ముఖం చూడని వారంతా ఆసక్తితో పరుగులు తీసివచ్చారు. రక్షణ సువార్తను స్వీకరించి, మారుమనస్సు పొంది, వారి బలహీనతలను, పాపాలను ఒకరితో ఒకరు ఒప్పుకొంటూ క్రీస్తులో ఆనందించారు.

## మిల్లరు వ్యక్తిగత సాక్ష్యము

మిల్లరు విద్యావంతుడేమీ కాదు ఎలక్ట్రానిక్స్‌కు సంబందించిన విద్య లేదుగానీ ఎలక్ట్రీషియన్ పని తెలుసు. గతంలో హైస్కూలు విద్య కూడా పూర్తిచేయలేని అసమర్థునిగా ఉండేవాడు. ఆర్మీలో చేరి రెండు సంవత్సరాలు గడిపాడు. ఆ తర్వాత లైబ్రరీలో పుస్తకాలు చదువుకొనేవాడు. ఎలక్ట్రికల్ వ్యాపారంలో లైసెన్సు పొంది 9 నెలలో వ్యాపారిగా నిలిచాడు. దేవుని ప్రత్యేక అనుగ్రహం ఉంది.

పనిలో నిపుణత గలవాడు రాజుల యొదుట ప్రశంసలు పొందగలడు. అంతేకాదు, తన చేతికి దొరికిన పనిని నమ్మకంగా శ్రద్ధగా చేస్తే ఐశ్వర్యవంతుడగునని లేఖనాల్లో ఉందని గ్రహించాడు. ఒకసారి తన వ్యాపారంలో ఎన్నో మూగ జీవుల జీవనాధారమైన వివరాలు నింపు యంత్రము పాడయిపోయింది. ఆ సంస్థ నిర్వాహకులు చాలా కంగారు పడ్డారు. చాలా దూరం నుండి నిపుణులను ఆహ్వానించగా, వారంతా దూరమని తప్పించుకున్నారు. మిల్లరు చిన్నచిన్న రిపేర్లు చేయు పనివాడిగనే ఉన్నాడు. ప్రభువు మీద మంచి విశ్వాసముంది. భక్తితో శ్రద్ధతో ఫీడ్ మిల్స్ యంత్రాన్ని ఎన్నో వేల వైరులు ఇమిడి గజిబిడిగా ఉన్న ఏరి స్థితిని యేసు నామంలో ఎదుర్కొన్నాడు. ప్రభువు దానియేలును స్వప్నంలో దర్శించిన రీతిగా దర్శించాడు. ఆ యంత్రంలో ఉన్న లోపాన్ని చూపించి వివరించి దానిని క్రమ పర్చుటతో మెళుకువలన్నీ నేర్పారు.



అనేక వేలమంది యంత్రాంగంలో ఆధారపడిన పనివారు ఆశ్చర్యపరునట్లు అద్భుతమైన రిపేరు జరిగినందున మిల్లరును నడిపిస్తున్న క్రీస్తును బట్టి ఆయన నామం హెచ్చింపబడింది. హల్లెలూయా! ఆ వ్యాపారం చాలా అభివృద్ధి చేయుటకు దేవునికి ఇష్టమైనది. మిల్లరు సేవలో అనేకులు ఆత్మీయంగా బలపడి ఫోనులు, ఉత్తరాల ద్వారా ప్రోత్సహించేవారు.

మిల్లరు అభిప్రాయంలో, ఏ విశ్వాసియైనను వృధాతిశయంతో గానీ వట్టి మాటలతో మనుష్యులను ఆకర్షించలేముగానీ కేవలము పరిశుద్ధాత్మ అభిషేకము వల్లనే క్రీస్తు అందించు శక్తి ద్వారా దేవుని పిలుపుకు విధేయులు కాగలరని తలంచేవాడు.

క్రీస్తును గూర్చిన అతి శ్రేష్ట జ్ఞానము పొందుటను గూర్చి పౌలు లోకాన్ని దూరము చేసికోగల్గాడు (ఫిలిప్పీ 3:8). ఈ పరిశుద్ధాత్మ శక్తి పొందుట శ్రేష్టమైన అనుభవము. దేవుని ఆత్మకై తపన, ఆకలిదప్పులు గలవారై క్రీస్తుతో అన్యోన్య సహవాసం కొరకు మిల్లరు ఎన్నో రీతులుగా క్రీస్తు మార్గాన్ని అనుసరించేవాడు. క్రీస్తు స్వారూప్యం తనలో నిలుచుటకు ఆశించేవాడు. ప్రతి విశ్వాసికి అత్యవసరమైన కాంక్ష పరిశుద్ధాత్మాభిషేకం పొంది ఆత్మీయ వరాలతో క్రీస్తు పరిచర్య చేయుట ఆయనను మహిమ పర్చుటయే.

వివిధ ప్రాంతాలలో మిల్లరు ఉజ్జీవసభలు కొనసాగించారు అయోవా ప్రాంతంలో ఆహ్వానించిన భక్తుల ఆసక్తి కనుగొని మరలా ఆ ప్రాంతంలో అనేకులకు రక్షణ, దురాత్మల విడుదల, స్వస్థతలు, కుటుంబ జీవితాలు సరిదిద్దబడు అద్భుతానుభవాలు ఆత్యానంధ భరితుడిని చేసాయి. ప్రభువు హస్తము తనలోనుండి నడిపిస్తున్నదని గ్రహించి కృతజ్ఞత కలిగి యుండువాడు. అనేక స్వస్థతల ద్వారా విడుదల పొందిన విశ్వాసులు భూదిగంతాలలో నేడు మిషనరీ సేవకులుగా

ప్రభు సువార్త చాటుట గమనార్హము. మిల్లరు సభలకు విచ్చేసిన ఒక స్త్రీ తన శరీర బాధల నివారణకై చాలా మాత్రలు వాడేది. నడకలేదు, పరుగులేదు. 20 సంవత్సరాలుగా మందులు వాడుట, చేతి కర్రతో నడుచుటవల్ల బాధతో జీవించేది. ప్రార్థన ద్వారా స్వస్థత లభించగా ఆ క్షణంలో పరుగెత్తుచూ దేవుని స్తుతించుట అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ తర్వాత డాక్టరు ఎక్స్‌రేల ద్వారా క్రొత్త నరాలు పొందిన గుర్తింపుతో గొప్పసాక్షిగా దేవుని ఆరాధిస్తుంది. మరొక ప్రముఖ ఆటగాడు మిల్లరును దర్శించాడు. అతను బరువులు ఎత్తుటలో నేర్పరి కానీ బలహీనుడయ్యాడు. 50 పౌనులు బరువును కూడా ఎత్తలేకపోయేవాడు. విపరీతమైన నొప్పితో బాధపడేవాడు. క్రీస్తు ద్వారా స్వస్థత పొంది, 200 పౌన్లు మోయు సమర్థతతో క్రీస్తు సాక్షిగా జీవిస్తున్నాడు.

క్రీస్తు పొందిన గాయాల ద్వారా స్వస్థత పొందిన సాక్ష్యములు అద్భుతముల ద్వారా మరికొందరు ఆత్మీయ మేలు పొందారు (యెషయా 53:5).

చదువరీ, మిల్లరు ప్రశ్న ఏమనగా, నీవును ఆత్మీయానుభవాలు కావాలనే ఆకలిదప్పిక నీకుందా? అట్టి ఆశకల్గి ఉంటే అభినందిస్తాను గానీ అది దావీదుకు గల తపనయే. నా ప్రాణము జీవముగల దేవుని కొరకై తృష్టగొనుచున్నదనియు ఆయన మందిరావరణములలో ఆయన బలము ప్రభావమును చూడవలెననే ఆశ కలిగినట్లు దావీదు వర్ణించాడు (కీర్తనలు 63:1-2). ప్రభూ, నీ అభిషేకము లలో క్రొవ్వు మెదడు దొరికినట్లున్న పొంగిపొరలే ఆత్మానుభవాన్ని నీ ప్రేమాతి శయాన్ని నా పెదవులతో వర్ణించురీతిగా నన్ను నీ సన్నిధితో తాకండి. ఇశ్రాయేలీ యులకు వారు కోరినది వారికిచ్చెను. వారి ప్రాణములకు క్షీణత కలుగజేసెను (కీర్తన 106:15). అట్టి కృతజ్ఞత లేనివారివలె కాక క్రొవ్వుతో బలముతో నిన్ను ఆత్మతో నింపిన అనుభవంతో సేవించు ధన్యత నీయమని మిల్లరు నిరంతర ప్రార్థనయై ఉన్నది. దేవుడిచ్చే ఆత్మీయ సమృద్ధి సగము కప్పుగానీ, మూడువంతుల



కప్పులో గానీ ఇవ్వరు గిన్నె నిండిపొర్లు ఆత్మీయానుభావాలని ఇస్తారు.

నా గిన్నె నిండి పొర్లుచున్నది అనే అనుభవం మనకు కావాలి. అపుడే ఆయన ప్రేమ, దయను గూర్చి ప్రచురించక మానవు. “బండనుండి నామిత్తము నూనె ప్రవాహముగా పారెను” (యోబు 29:6). ఈ తరంలో మనకు ప్రభువు తాజా నూనె వంటి అభిషేకాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించతగునట్టి అనుభవాన్నిస్తున్నాడు.

ఆ దినమున నీ భుజము మీదనుండి అతని బరువు తీసివేయబడును. నీ మెడనుండి అతని కాడి కొట్టి వేయబడును ఆ కాడి విరుగగొట్టబడును (యెషయా 10:27). ఈ అభిషేకానుభవం వల్ల మనకున్న భారాలన్నీ తొలగింపబడి పోతాయి. మీరు నమ్మిన సత్యము మిమ్ములను సమస్త భారముల నుండి స్వతంత్రులనుగా చేయును (యోహాను 8:31). అపుడు క్రీస్తు ఆత్మీయ తాకిడి పొందిన విశ్వాసి “శుద్ధదేవా, నిన్ను నేను ఘనపరుస్తాను. ఇంకనూ నీకునూ నీ గూర్చి తెలిసికోవాలని ఆశిస్తాను. నీవు అందించు లోతైన రక్షణ బాహువులలో క్రొత్త అనుభవాలను తోడుకుంటాను. నీ గొప్ప జ్ఞానావగాహమగు సమృద్ధి జీవాన్ని అందుకోగలను. ఆశీర్వాదకరమైన సమృద్ధి జీవమంటే, గొప్ప భవనాలు, కారులు ఉండుట కాదు. అవి ఉండవచ్చు లేకపోవచ్చు కానీ దేవుని అద్భుత సహాయంతో అసాధ్యాలను సుసాధ్యము చేయు సమర్థతను పొందుట శ్రేష్టమైన అనుభవము. అట్టి అత్మాభిషేషం ప్రవహించే నదివలె జీవించుటకు ఆశింపగలమా? అట్టి పూర్ణ సంపూర్ణానుభవం లోకి సంపూర్ణ సమర్థతో క్రీస్తుతో అన్యోన్య సహవాసం గలవారము కావాలి. ఆశక్తి పొందు ప్రత్యక్షసాక్షులు కావాలి. మిల్లరు జీవితంలో అట్టి ఆత్మాభిషేకము గొప్ప సేవకు పునాదిగా నిలచింది.

## ఆత్మయొక్క క్రియాత్మక నిరూపణ

పౌలు తన పత్రికలలో సాక్షముగా వ్రాసిన మాటలలో వాక్చాతుర్య ములోగానీ జ్ఞానాతిశయములోగాని దేవుని మర్మములు ప్రకటించనుగానీ, సిలువ వేయబడిన క్రీస్తును ప్రకటించాలి. జ్ఞానయుక్తమైన తీయని మాటలుకాదుగాని పరిశుద్ధాత్మయు దేవుని శక్తియు కనపరచు దృష్టాంతములనే వాడుచున్నాని చెప్పాడు (1 కొరింథీ 2:1-5). మిల్లరు మాటల్లో ప్రభువు నన్ను అద్భుతరీతిగా వాడుకొనుటనుబట్టి ప్రభువులో అతిశయిస్తున్నాను. నీ ముందర ఆవరణములో ప్రభుని మహిమ ఎట్టిది. దేవా అని రోజూ కీర్తనలు 63, అపొస్తలు కార్యాలు 1:8 లో శక్తిని పొందుతారు. సాక్షులుగా ఉంటారు అనే వాక్య ధ్యానాలు అనుదిన చర్యగా మారాయి. భూదిగంతాలలో నేను సాక్షిగామారగలనని నేనెన్నడూ ఊహించ లేదు. 2002 కన్నా 2004వ సంవత్సరంలో ఎక్కువ ఆత్మాభిషేకము నాపై ప్రభువుంచి నన్ను ఘనంగా ఆయన సేవకై ప్రతిష్టించారు (హగ్గయి 1:14).

మీకు తోడుగా ఉంటాను, అంతే కాదు జనులందరి మనస్సును ప్రేరేపిస్తాను. ఈ ప్రేరేపిస్తాను అన్న మాట 75 సార్లు పాత నిబంధనలో ఉంది. పక్షిరాజు గూడును రేపుట అనే వాక్యము గమనించగలము (ద్వితీ 32:11). "పక్షిరాజు గూడురేపు తన పిల్లలపై అల్లాడుతున్నట్లు దేవుడు వారిని నడిపించెను" స్వరమండలమా, సితారా మేలుకొనుము (కీర్తనలు 108:2).

శిష్యులు వినునట్లుగా ప్రతి ఉదయము విను బుద్ధి పుట్టించుచున్నాడు. నాలోని ఆంతర్య పురుషుడు బలపడాలని సదా ఆశ కలిగి ఉంటాను. ప్రతి దర్శనములో నూతన అనుభవాలతో నన్ను ఉత్తేజపర్చు ప్రభువు నాకున్నారు (యెషయా 50:4).

నాలో దేవుడు ఆత్మీయ ఆకలిని ప్రేరేపించి, ఆత్మను ఉజ్జీవపరిచి, దేవునిపై కనిపెట్టియుండగా మరుగైన ఆత్మీయ సత్యాలను బోధిస్తాడు. ఇదే వాగ్దానాలను



నమ్ముటలో ఔన్నత్యము "నాకు మొర్రపెట్టుము. నేను నీకు ఉత్తరమిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్పసంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేతును" (యిర్మీయా 33:3). నిగూఢమైన గొప్ప సంగతులు అంటే సులభంగా లభ్యం కానివి, బట్టబయలు చేసి అందుబాటులో కలిగించగలడు. ప్రప్రథమంగా హృదయమనే తలుపునొద్ద చేరి తట్టుట జరుగుతుంది (ప్రకటన 3:20-22). మన ప్రతిస్పందన గుర్తించగలరు. ఆహ్వానించే స్థితిని బట్టి మన అవసరాలని తీర్చి, అన్యోన్య సహవాసమిచ్చి సింహాసనాసీనులని చేస్తారు. తలుపు పరలోకంలో తెరువబడగా ఆహ్వానముంది. ఇక్కడికి ఎక్కిరమ్మా ఇక మీదట జరగవలసినది కనపరచెదను అని ప్రభువు సెలవిస్తున్నాడు (ప్రకటన 4:1). క్రీస్తు మనకు, ఉన్నతమైన స్థానాన్ని నియమించారు. అది కుటుంబాలకు, సేవకు, సంఘాలకు ప్రపంచవ్యాప్తంగా సహవాసం చేయాలనే గొప్ప కోరికతో ఉన్నారని గ్రహించాలి. మనమంతా ఒక గొప్ప కుటుంబీకులం ఒక్క ఆత్మ యందు తండ్రి సన్నిధిచేరి, పరజనులు కాక పరిశుద్ధులతో ఏకపట్టణస్తులు, ఇంటి వారునైయున్నారు (ఎఫెస్సీ 2:18).

ఎంత ధన్యత! క్రీస్తు చెప్పిన మాట, "మీతో చెప్పవలసిన అనేక సంగతు లున్నాయిగానీ మీరు వాటిని సహింపలేరు. సత్యస్వరూపి వచ్చినపుడు మీకే వివరంగా తెలియజేయును" అన్నారు (యోహాను 16:12-15). ఎన్నో మర్మాలని క్రీస్తు ఎంతో స్పష్టంగా మనకై బోధించారు. ఎంతో గొప్ప ఆత్మీయతను భావలనిచ్చి, ఆత్మ కుమ్మరింపనిచ్చి గొప్ప కార్యాలు తలపెట్టి చేయాలని మనలో ప్రతి ఒక్కరి నుండి ఆశిస్తున్నాడు. మరి మనమంతా సిద్ధంగా ఉన్నామా?

"అన్నిటికి కుదురు బాటు కాలములు వచ్చునని దేవుడు ఆది నుండి తన పరిశుద్ధ ప్రవక్తల నోట పలికించెను (అపొ.కా. 3:21). ఎంత మంచి మాట! కుదురుబాటు కాలమేది? మనమే స్పష్టంగా గ్రహించాలి సుమా! దేవుని గొప్ప

ప్రసన్నతలో మహిమ నుండి మహిమకు, తరంగాలు తరంగాలుగా ఆత్మీయలోతుల్లోకి ప్రవేశించాలంటే సత్యాన్ని హత్తుకోవాలి. సైతాను మనోనేత్రాలకు గ్రుడ్డితనం కలిగిస్తుంది. క్రీస్తు సిలువలో ఆ సత్యాన్ని ప్రత్యక్షపర్చారన్నది సత్యము )నిర్గమ 22:7). దొంగ దొరికితే రెండింతలు చెల్లించాలి (యోహాను 10:10). సైతాను మన మనస్సాక్షిని చంపి పేరును నాశనం చేసి శాంతిని దొంగిలిస్తాడు. దొంగ వస్తువులలో దొరికితే ఏడింతలు చెల్లించాలని ఉంది (సామెతలు 6:30–31). చీడ పురుగులు తినివేసిన పంట మరలా మన పూర్వీకుల కృషి, ఆత్మకుమ్మరింపు అనుభవాలు ఆది క్రైస్తవుల ఆత్మీయ పొంతుకొస్తు అనుభవాలు తిరిగి పునరుద్దీకరించబడుట నేడు అద్భుతాల ద్వారా చూచుట లేదా! (యోవేలు 2:25). నీవు నేను అట్టి ఉజ్జీవానికి పురుకొల్పిబడి ధైర్యములో పాత ప్రగతిని పునరుద్దీకరించుటకు ఆత్మీయ అభిషేకంతో నింపబడి మన కుటుంబాలని సమాజాన్ని దేశాన్ని క్రీస్తు ప్రేమతో నింపడానికి ఆశిద్దామా? అందుకే మనలను యెషయా 61లో వలె దీనులకు సువార్త ప్రకటించుటకు 1–2 నలిగిన వారిని దృఢపర్చుటకు, బంధింపబడువారికి విముక్తి దుఃఖాక్రాంతులను ఓదార్చుటకు దుఃఖించువారికి ఉల్లాస వస్త్రాలిచ్చుటకు అభిషేకించారు.

పరిశుద్ధాత్మ ప్రత్యక్షపర్చు క్రీస్తు (మీకా 2:13) "ప్రాకారములను పడగొట్టువాడువారికి ముందుగా పోవును. వారి రోజువారి ముందుగా నడుచును. యెహోవా వారికి నాయకుడుగా ఉండును. గుమ్మములను పడగొట్టి దాని ద్వారా దాటిపోవుదురు అనేమాటలో పడగొట్టుట, ఇతరులకు దానినిచ్చువారు, సీలు తీసి అత్తరు సీసా పగలగొట్టువారు, పరిశుద్ధాత్మ ముద్ర పగలగొట్టి ఆత్మాభిషేకాన్ని అందించేవారు ప్రభువు ప్రతినిధులు. "రహస్యములు మన దేవుడైన యెహోవాకు చెందును. ధర్మశాస్త్ర వాక్యములన్నిటిని ననుసరించి నడుచుకొనునట్లు బయలు పరచబడినవి ఎల్లపుడు మనవియు మన సంతతివి యగును. ప్రభువులో లోతైన



అనుభవాలు పొందు వారికి ఈ రహస్య అనుభవాలు చెందుట తెలియుట ఎంత ధన్యత! (ద్వితీ 29:29). రహస్యము బయలుపడుట అనే అనుభవం మరొక సందర్భములో గమనిస్తాము. తనసేవకులైన ప్రవక్తలకు తాను సంకల్పించిన దానిని బయలు పరచకుండా ప్రభువైన యెహోవా ఏమి చేయడు. యెహోవా ఆజ్ఞ యిస్తే ప్రవచింపకుండా ఉండువాడెవడు? (ఆమెసు 3:7).

కొందరికి ప్రభువు ప్రత్యక్షపర్చు అనుభవాలు పరిమితం కాదు. అందరూ అనుభవిచాలనే దేవుని అభీష్టము. ప్రభువు అందుబాటులో నుండి ఆయన గొర్రెలవలె స్వరాన్ని విన్నవారు వ్యక్తిగతంగా గానీ, ఒక గుంపుతో గానీ, ప్రప్రధమంగా ప్రత్యక్షత, అభిషేకము సందేశాన్ని ఇచ్చి తగిన తర్ఫీదునిచ్చి మిగిలిన వారందరికీ రక్షణ సువార్త ఆత్మను భావాలు బహిరంగపరచుటకు గొప్ప ప్రణాళిక కలిగి ఉన్నాడని మిల్లరు స్పష్టంగా గ్రహించాడు. "గుమ్మాల ద్వారా రండి జనమునకు త్రోవ సిద్ధపరచుడి రాజ మార్గమును చక్కపరచుడి రాళ్ళను ఏరి పారవేయండి. జనములు చూచునట్లు ధ్వజమెత్తుడి ఇదిగో రక్షణ నీ యొద్దకు వస్తుంది (యెషయా 62:10).

ఆయన జీతం ఆయన వద్ద ఉంది. క్రీస్తు యేసుని రాజ్యమందు చేరెను యేసు రాజు ముందుగా ధ్వజము పట్టినడుద్దామా? నశించు ఆత్మల పట్ల భారం కలిగియుండగలమా? ప్రకటనలో వివరంగా తెల్పారు. వారు గొర్రెపిల్ల రక్తము బట్టియు తామిచ్చిన సాక్షము బట్టియు వారిని జయించియున్నారు (ప్రకటన 12:11). జకర్యా ప్రవచన గ్రంథంలో వివరములో యూదా గవర్నరుగా ఉన్న జెరుబ్బాబేలు అసాధ్యమైనదానిని చేయాలని కోరారు. దేవాలయాన్ని పునరుద్దీకరించుట. దానిని చేయు (బ్లూ ప్రింట్) వివరమైన ప్రణాళిక దేవుడు దూత ద్వారా తెలియపర్చాడు. దీపస్థంభము యెడల రెమ్మలుగల దానిని రెండు ఒలీవ చెట్లను చూపించారు. "శక్తి చేతనైనను, బలము చేతనైనను కాక నా ఆత్మ

చేతనే ఇది జరుగుతుంది. లోకమంతాసంచారము చేయు ఏడు నేత్రములు జెరుబ్బాచేలు చేతిలో గుండు ఉండుట చూచి సంతోషించును. ఒలీవ చెట్లనుండి లభించు తాజానూకి దీపాలకు అందంగా ప్రజ్వలిల్లుట చూడగలము. దేవుని గొప్ప అభిషేకాన్ని తాజా నూనెతో అంటిన జెరుబ్బాబేలు వంటి జెకర్యావంటి భక్తులనుగా నిన్ను నన్ను చేయాలనియు, అంధకారములో నుంచబడిన నిధులను, రహస్యానుభవాలు బహిరంగ పర్చుటకు సిద్ధంగా ప్రభువుండగా అందుకొనుటకు నీవు నేను సంసిద్ధామా? (జకర్యా 4:6,10).

వారి కడుపులో నుండి జీవజల నదులు ప్రవహిస్తాయని క్రీస్తు తెలిపినట్లు (యోహాను 7:38) గతంలో గొప్ప భక్తుల అభిషేకం మరియు ఉడ్ వర్త్ ఎట్టర్స్, క్యాథరిన్ కౌల్‌మేన్, జాక్ మొదలగు గొప్ప భక్తులే సాక్షులు. వారు "క్రొత్త తైలముతో అంటబడితిరి" పూడిన బావులు త్రవ్వి ఆత్మాభిషేకతైలాన్ని పొందారు. అగ్నివలె మండు పరిశుద్ధాత్మ శక్తి మిల్లరు 2002లో ఆత్మీయతలో కొత్త అనుభవాలు పొందుకోవాలని ఆశించి కనిపెట్టారు.

## దేవుని ప్రసన్నత ప్రత్యక్ష సాక్షము

ఒకరోజు ఆఫీసులో మిల్లరు ప్రవేశించిన తర్వాత క్రిందపడిపోయి ఆత్మతో తీవ్రంగా ప్రార్థించుట ఆరంభించాడు. "ప్రభూ, నన్ను పరిశోధించి నా హృదయాన్ని చూడండి. నీకు ఆయాసకరమైన మార్గమున్నచో సరిచేయండి. నీకు అతి సన్నిహితంగా లేని స్థితి ఉంటే నాకు తెలపండి. నీ పవిత్రాత్మ అగ్నిని దించండి. అకస్మాత్తుగా అగ్ని దిగి ఆయనను దహించు అనుభవం కలిగింది (కీర్తన 139:1).

నాలో చెడునంతా కాల్చివేసి పవిత్రమైన జిజ్ఞాసను మిగిల్చిన అనుభూతి కలిగింది. యెషయా 4:4 – "తీర్పు తీర్చు ఆత్మ వలనను దహించు ఆత్మవలనను ప్రభువు సీయోను కుమార్తెలకున్న కల్మషాన్ని కప్పివేయునపుడు రక్తమును తీసి



శుద్ధిచేస్తారని ఉంది. పరిశుద్ధాత్మ దేవుని శక్తినే పౌలు బయలుపర్చాడు (1 కొరింథీ 2:4). వట్టిమాటలు కాదు. నిరూపణకు, ప్రదర్శనకు, స్థిరపర్చుటకు, హృదయంలో భద్రపరచుటకు యోగ్యమైన ఆత్మీయ అనుభవాలుకావాలి. మిల్లరు మౌనప్రార్థన ఇదే.

"పరిశుద్ధాత్మ దేవా, యేసు నన్ను సంపూర్ణంగా గ్రహించిన రీతిగా నీవు నాకు కనపర్చుకోవాలని ఆశిస్తున్నాను." ఈ నిరంతర విజ్ఞాపన ప్రార్థన ద్వారా ఆత్మీయానుభవాలు రెండు ప్రత్యేక వాక్యభాగాలు దూత ఇచ్చిన కవరులో మిల్లరు కందించి ధన్యుడయ్యాడు. ఏడు ఆత్మలు, ఏడు దీపాలు (యెషయా 11:2, ప్రకటన 4:5). 1) ఆయన సన్నిధి, 2) జ్ఞానము, 3) అవగాహన 4) ఆలోచన 5) బలము, 6) శక్తి, 7) తెలివి. 8) దేవునియందలి భయభక్తులు. ఈ ఆత్మలు అనుభావాలు విశ్వాసికి తప్పని సరిగా ఉండు అనుభవాలు.

క్రీస్తు పొందిన ఆత్మాభిషేకం "ఆకాశము చీల్చబడుటయు పరిశుద్ధాత్మ పావురము వలె తన మీదికి దిగివచ్చుట చూచెను" (మార్కు 1:10). దేవుడు తాను పంపిన వారికి కొలత లేకుండా ఆత్మను అనుగ్రహించును కనుక ఆయన దేవుని మాటలే పలుకును (యోహాను 3:34). ఈ వాక్య భాగంలో ఆత్మపొందినవారు దేవుని మీటలే పలుకుట న్యాయము, ఒప్పిదము. క్రీస్తు అభిషేక సమయంలో ఆకాశం పూర్తిగా తెరవబడింది. అంటే దేవునికి మనకు దాపరికం లేదు. మన జీవితలో ఆకాశము తెరవబడు అనుభవాలు కావాలా? అసాధ్యమైన అనుభవాలను దేవుని దృష్టితో సాధ్యములగును.

"దేవుడు నజరేయుడైన యేసును శక్తితోను అభిషేకించెననునది శక్తి పొందుదురు కనుక దేవుడు మేళై యుండుట, అపవాదిని ఎదిరించు సమర్థత, సూచక క్రియలు చేయు సామర్థ్యమును పొందుతారు (అపొ.కా.10:38). దేవుని

నిత్యసన్నిధితో పాటు మిగిలిన 6 ఆత్మలు కలిసి ఏడు ఆత్మల వివరాలు గూర్చిన అద్భుత వివరణ ఆశ్చర్యపర్చగలదు (యెషయా 11:1-2). దేవుని సన్నిధి ఎంతో గంభీర రీతిలో నుండగా ఆయనను తాకుటకు వేచియుండేవారు. క్రీస్తు జ్ఞానాన్ని గుర్తించి ఆశ్చర్యపడేవారు. దేవుని గూర్చిన అవగాహన గ్రహించి శాస్త్రులు పరిసయ్యులు నోరు తెరచారు. ఆయన ఆలోచనా సరళి, బలమైన ఆత్మ విశ్వాసాన్ని గూర్చి ఆశ్చర్యపడ్డారు. ఆయనలో నింపబడిన ఆత్మాభిషేక శక్తిని తెలివిని గ్రహిస్తూ దేవుడు క్రీస్తులో బయలుపర్చిన గొప్ప అనుభవాలని బట్టి భయభక్తులు కలిగియున్నారు.

ఏడు దీపాల మధ్య సంచరించు ఏడు ఆత్మలుగల క్రీస్తు చెప్పిన మాటలు నిజమైన శాంతినిస్తాయి (ప్రకటన 3:11). మీకు సమాధానము కలుగునుగాక, తండ్రి నన్ను పంపినట్లు నేను మిమ్ములను పంపుచున్నాను (యోహాను 20:12). మిల్లరుగారి అనుభవమిదే క్రీస్తు తనను సేవార్థము పంపారనియు క్రీస్తు చెప్పినరీతిగా నాకంటె గొప్ప కార్యాలు చేస్తారు అన్నారు. ఆ మాట మిల్లరు దృఢంగా నమ్మారు. దీనికి ప్రత్యేక ఆధారం పరిశుద్ధాత్మాభిషేకమే. సహోదరులు ఐక్యత గూర్చి వివరించును ఐక్యత తలమీద పోయబడి దిగజారిన పరిమళ తైలము వలెనుండుట (కీర్తన 133:1-3).

"సమస్తము ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తముపైన ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించారు. అంతా క్రీస్తులో ఐక్యత కలిగి యున్నాము (ఎఫెసీ 1:22). మద్దంతయు పరిశుద్ధమైతే న్నట్లు క్రీస్తు ఒక చెట్టుగా కొమ్మలలో సారం పొందునట్లు ఆ పరిశుద్ధతను అభిషేకాన్ని మనము పొందగలము (రోమా 11:16-17). ఆ తేడా అభిషేకానుభవం ఎన్నటికీ ఆయనను విడిచిపోలేదు. అట్టి అనుభవం ప్రతి విశ్వాసికి క్రీస్తులో అంటుకట్టబడిన అనుభవంలో పొందుకొన



వలసి యున్నాము.

## పరిశుద్ధాత్మ యొక్క నదీప్రవాహం

చిన్న సరస్సులో నీటి ప్రవాహము వాగు వంటి స్వల్ప ప్రవాహము వంటిది నది ప్రవాహం కానేరదు. అది ఎడతెగని ప్రవాహం (యోహాను 7:38-39) గనుక పరిశుద్ధాత్మకు పరిమితిలేదు. అంతంలేని ప్రవాహముగా నదితో పోల్చారు. నా యందు విశ్వాసముంచు వాడెవడో లేఖనములో చెప్పినట్లు వాని కడుపులో నుండి జీవజలనదులు పారును. "ఈ పరిశుద్ధాత్మ ప్రవాహములో ఏడు ఆత్మలు మిళితమై యున్నాయి. ఈ ఏడు ఆత్మల స్థానమేదనగా ఆ సింహాసనములో నుండి మెరుపులును, ధ్వనులును, ఉరుములను బయలుదేరుచున్నవి. ఆ సింహాసనము ఎదుట ఏడు దీపములు ప్రజ్వలించుచున్నవి. అవి దేవుని యేడు ఆత్మలు ప్రకటన ఆరంభములో వ్రాయబడిన వాక్యము (ప్రకటన 4:5). ఆయన సింహాసనము ఎదుట ఉన్న యేడు ఆత్మలనుండి కృప సమాధానం కలుగునుగాక అన్నారు (ప్రకటన 1:4). ఆ సింహాసనము గూర్చి వివరిస్తూ ఎవరైనా తలుపు తట్టినపుడు క్రీస్తును ఆహ్వానిస్తే ఆయన ప్రేమతో తన సింహాసనాసీనులని చేయగలడు. ఈ అనుభవాలని బట్టి పరిశుద్ధాత్మచే నడిపించబడు విశ్వాసులుగా మాత్రమేకాక నింపబడిన జనాంగంగా నిలువానికి దేవుని ఆశ (రోమా 8:19). ఈ ప్రత్యక్షతకై సృష్టి కనిపెడుతుంది.

ఈ అనుభవాలని క్రీస్తు మహిమకు కారణం కావాలి, ప్రతి విశ్వాసి అనుభవం కావాలి. దేవుని ఆత్మ చేత ఎందరు నడిపించబడుదురో వారందరూ దేవుని కుమారులైయుందురు (రోమా 8:14). తమ దేవుని యెరుగువారు బలము కలిగి గొప్ప కార్యములు చేసెదరు (దానియేలు 11:32). అట్టి గొప్ప కార్యాలు చేయుటకు ఆయన శక్తిని నిరూపించి సాక్ష్యమిచ్చుటకు నీవు సంసిద్ధమా? దేవుడు

ఉచితముగా అందించు ఈ గొప్ప అభిషేకైశ్వర్యము పొందుటకు నీవు ఇష్టపడు విశ్వాసిగా ఉన్నావా? తలవంచి ప్రార్థించు సోదరా!

## దీపస్థంభంలో ఏడు ఆత్మలు

దీవము నిత్యము వెలుగుచుండునట్లు ఒలీవ నూనె తేనెవలెనని ఆజ్ఞాపించుము. ప్రత్యక్ష గుడారములో శాసనముల వెలుపల అహరోను సాయంత్రం మొదలు ఉదయం వరకు వెలగాలి. అతడు నిర్మలమైన దీపవృక్షము మీద ప్రదీపములను యెహోవా సన్నిధిని నిత్యము చక్కపర్చవలెను. దీనినిబట్టి బూడిత శాభ్రపరుస్తు నూనె ఉంచుచు అది వెలుగుటకు చాలా శ్రద్ధ తీసికోవాలి. మన జీవితంలో ఆర్మీలను చక్కపర్చుట విధిగా గ్రహించాలి.

## మండుచున్న దీపకాంతి క్రీస్తు సందేశం

సాంప్రదాయబద్ధమైన దీపస్థంభము దేవుని ప్రత్యేక నడిపింపును, దేవుని వాక్యప్రత్యక్షతను సూచిస్తుంది. వెలుగైయున్న క్రీస్తుకు సాదృశ్యము రక్షణ అనేది వెలుగుచున్న దీపకాంతి. ఈ కాంతి భూదిగంతాలకు వెలుగు చూపాలని నిర్ధేశించారు. నీ వాక్యము నా పాదములకు దీపము నాత్రోవకు వెలుగైయున్నది. ఆ దీపకాంతి మార్గమైన క్రీస్తును సూచిస్తుంది (కీర్తనలు 119:105). "సీయోను నీతి సూర్య కాంతివలె కనబడువరకు దీని రక్షణ దీపము వలె వెలుగుచుండు వరకు మౌనముగా ఉండును, ఊరకుండను (యెషయా 62:1). ఎంత స్పష్టముగా దీపవెలుగును గూర్చి వివరించారు?

యేసు నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు కలిగియుండును (యోహాను 8:12). దీపము క్రీస్తును సూచించగా, దానిలోని నూనె పరిశుద్ధాత్మ అభిషేకాన్ని తెలియజేస్తుంది. మందసపు రొట్టె దేవుని దివ్య వాక్యాన్ని తెలియజేస్తుంది. దీపస్థంభము సంఘమును



సూచిస్తుంది. దీపంలో నూనె మన ముఖాలకు వెలుగిస్తుంది. మనుష్యుడు రొట్టె వలన మాత్రం జీవింపడు కాని దేవుని ఓటినుండి వచ్చు ప్రతి మాటవలన జీవిస్తాడు (మత్తయి 4:4). భూమిలో ఆహారం, ద్రాక్షారసము ముఖాలకు వెలుగిచ్చు తైలం హృదయమున బలపరచు ఆహారము పుట్టిస్తున్నారు (కీర్తనలు 104:15). నీవు చూచిన వాటిని కలుగబోవు వాటిని, నాకుడి చేతిలో నీవు చూచిన యేడు నక్షత్రములు మర్మములు ఏడు స్థంభములను గూర్చి వ్రాయము (ప్రకటన 1:20). యేడు స్థంభములు ఏడు సంఘములు వీటిని గూర్చి ధ్యానిస్తే ఏడు ఆత్మల వివరము యెషయా 11:2; ప్రకటన 4:5; నిర్గమ 25:31-40; జకర్యా 4:2 లలోని వివరాలన్నీ ప్రాముఖ్యాంశాలు.

## జెకర్యా దర్శనము

దేవుని ఆత్మచే ప్రేరేపించబడిన జెరుబ్బాబేలు యూదా గవర్నరు, ప్రవక్త జకర్యా దర్శనము నేటితరంలో క్రొత్త అర్థాలను బోధిస్తుంది (జకర్యా 4:1-14). దీపస్థంభము పరిశుద్ధాత్మ పూర్తి పరిచర్యను సూచిస్తుంది. జిరుబ్బాబేలు గొప్ప పని దేవాలయము పునఃనిర్మాణము పని దేవున శక్తివల్ల పొందాడు. ఆ శక్తి ఏడు ఆత్మీయ ఆత్మల ప్రభావమే. ఎడతెగని అవిరామంగా ప్రవహించే నూనె ప్రభావం వల్ల వెలిగే దీపస్థంభాలనుండి వచ్చు దీపకాంతి శక్తితో గొప్ప కార్యాలు చేగలమని గ్రహించాలి. పంపినవాడు కొలతలేని ఆత్మనిస్తాడు (యోహాను 3:34).

## గొప్ప ఉజ్జీవాన్ని కలిగిన స్మిత్ విగ్గిల్ వర్త్‌గారు 1859-1947

యుగపురుషునిగా అద్భుత సేవలందించిన ఆత్మీయ అభిషేకము కలిగిన గొప్ప విశ్వాసవీరుడే స్మిత్‌గారు. ప్రపంచం గుర్తించగల ఉజ్జీవాన్ని అనుభవాలని కలిగియున్నారు. 1970లో వాక్యమునకు చైతన్యం కలిగింది. 1990లో వాక్యము, ఆత్మ కలసి పనిచేసినపుడు గొప్ప అద్భుతాలు జరుగునని ప్రవచించాడు. ఆ

ప్రవచన నెరవేర్పు నేడు మన వినికిడితో గ్రహించుచున్నాము. దేవుని వాక్యము సజీవమై బలము కలదై రెండంచుల ఎటువంటి ఖడ్గము కంటె వాడిగా నుండ ప్రాణాత్మలను కీళ్ళను ఆలోచనలను శోధిస్తుంది (హెబ్రీ 4:12). బిల్ జాన్సన్ గారు మిల్లరు స్నేహితుడు. ఆయన దృష్టిలో వాక్యం గతంలో విన్నది కాదు. నేడు వినుచున్న వాక్యం ప్రాముఖ్యమైనది. చెవులు గలవాడు వినాలి. ఆత్మీయ కళ్ళు తెరవబడి చెవులతో విని గ్రహించాలి. దేవుని పరిశుద్ధాత్మ శక్తిని పరిశోధించి తట్టిలేపి పొందాలి. నూనె లేనిదే మంటలేదు. నూనె లేనిదే ప్రవాహముండదు.

క్రీస్తులో ఫలించి నిలచి ఉండాలి ఆయనకు వేరుగా ఉండి ఏమీ చేయలేము (యోహాను 15:5). ఆయన పరిశుద్ధాత్మ అందుకున్న కొలది ఆయన కొరకు గొప్పగా పనిచేయగలము. ఎంత ఎక్కువగా పరిశుద్ధాత్మను పొందగలమో ఎంత ఎక్కువగా అనుభవిస్తామో అంత అధికంగా మహిమ నుండి మహిమలో ప్రవేశిస్తూ ఆయన స్వరూపంలోకి మార్చబడతాము. అడవికొమ్మ పైన నీవు అంటుకట్టబడగా సారవంతమైన వేరుతో వాటిలో కలిసి పాలుపొందగా అతిశయించరాదని సూటిగా తెల్పారు (రోమా 11:17). ఎంత గొప్ప ధన్యత! అడవికొమ్మగా ఉన్న నీవు నేను క్రీస్తు అనే ద్రాక్షవల్లిలో అంటుకట్టబడి ఫలిస్తున్నాము. గురిపోతు కొమ్మవలె నా కొమ్మ పైకెత్తితివి, క్రొత్త తైలముతో నేను అంటబడితిని, అంటకట్టబడిన జీవితాలు సమృద్ధిగా ఫలిస్తూ ఆత్మఫలాలనిస్తాయి (కీర్తన 92:10).

## ఏడు వైపుల అనంతమైన ఆత్మ సమృద్ధి ప్రవాహము

నిన్నటి అభిషేకం చాలదు. ప్రతి దినము నూతనమైన నూనె ప్రవాహం కావాలి. దీప స్థంభాల పైపులు గూర్చి గొట్టాల ప్రవాహం గూర్చి గ్రహించాలి. ఏడు పంపులతో మధ్యగా నున్న గొట్టము దేవుని ఉనికిని తెలియజేస్తుంది. మిగిలిన 6 పైపుల సంఖ్య మనిషికి సాదృశ్యము. క్రీస్తు ఆ మధ్యలో ఉన్న



పైపునకు గుర్తు. ఆయనే దేవునికి మనకు మధ్యవర్తియై యున్నాడు. దేవుడొక్కడే దేవునికి నరునకు మధ్యవర్తియు ఒక్కడే. ఆయన యేసు క్రీస్తును నరుడు (1 తిమోతి 2:5). ఆరు ఆత్మలు కలసి మూడు జతలుగా పనిచేయుట గ్రహించగలము. జ్ఞానము, వివేకము, ఆలోచన, బలములు, తెలివి, భయభక్తులు పుట్టించు ఆత్మ ఇది ప్రధాన అంశాలుగా గ్రహించాలి.

## పరిశుద్ధాత్మ - కృప వెంబడి కృప

జకర్యా ప్రవక్తకు దూత తెలిపినదేమనగా శక్తిచే కాదు, బలముచేకాదు ఆత్మతో జరుగునని తెలిపారు. జెరుబ్బాబెలు చేతిలో గుండు నూలుండుటచూచి యెహోవా ఏడునేత్రములు సంతోషించును (జెకర్యా 4:10). మన జీవితాల్లో అవధులులేని అభిషేకం పొంది క్రొత్త అనుభవాలు పొందాలని దేవుని ఆశయము. యేసు క్రీస్తు నిన్న నేడు ఒక్కటేరీతిగా ఉన్నాడు (హెబ్రీ13:8). దేవుడే ఏడు దీపములు తయారుచేయు బంగారు పద్ధతులని మోషెకు బయలు పర్చారు. దేవుడు చెప్పిన ప్రత్యేక ప్రణాళికయే (నిర్గమ 25:31-39).

## ఆత్మ ఫలాలు-ఏడు దీపాలు

దీపస్థంభములోని నిర్మాణములోని ప్రత్యేకతలు

1. మేలిమి బంగారుతో చేయాలి

2. మొగ్గలు పువ్వులు ఏక కాండమై యుండాలి

3. మొగ్గ పువ్వుగల బాదము రూపమైన మూడు కలశములు, రెండవ కొమ్మలో మొగ్గ పువ్వుగల బారుము రూపమైన మూడు గలశములుండాలి. గలతి 5:22లో ఆత్మ ఫలాలను, 1కొరింథి 12:8-10 లో ఆత్మీయ వరాలు సూచించునని ప్రభువు మిల్లరు గారికి దర్శనములో తెలిపారు. దీప స్థంభములో

6 పైపులకు రెండేసి పువ్వు మొగ్గ రూపము 12 ప్రత్యేక విభాగాలుగా నిలచింది. 12 సంఖ్య ఇశ్రాయేలు 12 గోత్రాలను సూచిస్తుంది. 12 పెద్దలు 12 అపోస్తలులను సూచిస్తుంది. నాలుగు బాదము పువ్వులు 4 పువ్వులు 4 నాబులున్నాయి.

ఆయన భుజములపై రాజ్యభారముంటుంది (యెషయా 9:6). 5 మంచి నామములైన ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడు, నిత్యుడగు తండ్రి, సమాధానకర్త అని క్రీస్తు గొప్ప భావం వహించుట గమనార్హం.

1. బంగారముతో చేయబడిన దీపస్థంభము

2. అమూల్యమైన వాగ్దనము గలవారమై ఆశానిగ్రహం సహనం గలవారమై యున్నాము (పేతురు 1:3-9). ఆయన స్వభావం మనలో ఇమిడి ఉండాలి. దీప స్థంభముపైననే దీపముంచగలం మధ్యపైపు దేవుని సన్నిధి క్రీస్తు మిగిలిన 6 భాగాలకు నూనె అందించు ప్రత్యేకత గలదు (మత్తయి 5:14). ఏడు దీపస్థంభములో భాగాలు పరిపూర్ణతను, పూర్ణతత్వాన్ని సూచిస్తుంది. క్రీస్తే దానికి శిరస్సుగా ఉన్నాడు క్రీస్తే ఆ దీపములకు అధిపతి (ప్రకటన 3:1; ఎఫెసీ 1:22-23).

ప్రభువు మిల్లరునకు దర్శనములో దూత ద్వారా చూపిన రెండు పదాలు - లోతైన అనుభవం, బలము నీకిస్తాను. లోతైన ఆత్మీయ అనుభవాలను నీవు బహిరంగపర్చి అనేకులకు తెలియజేయాలి. క్రీస్తు భక్తులంతా ఒకే ఖండముగా మలచబడిన బంగారు దీపపు స్థంభంలోని భాగాలు మాత్రమేనని గ్రహించాలి.

'ప్రతి మనుష్యుని, క్రీస్తునందు సంపూర్ణునిగా చేసి ఆయన ఎదుట నిలువ బెట్టవలెనని సమస్త విధములైన జ్ఞానముతో ప్రతి మనుష్యునికి బుద్ధి చెప్పుచూ బోధించుచూ ప్రకటించుచున్నాము" (కొలస్సీ 1:28-29). ఇది పౌలు మాట. ప్రతి విశ్వాసి చేయు పని ఇదియే. క్రొత్త తైలముతో తలను అంటే అనుభవం



మనకు లభిస్తుంది (కీర్తన 92:10). దానిని అందుకొనుట మన కర్తవ్యము.

## ఏడు ఆత్మల ఉనికి క్లుప్త వివరణ

1. మొదటి పైపు భాగము దేవుని ఉనికి

క్రీస్తు మధ్యవర్తిగా మధ్య పైపుగా నిలచు ఆయన సన్నిధిగా గమనిస్తాము (మార్కు 9:2-7). క్రీస్తు రూపాంతర అనుభవము (గలతీ 3:27) క్రీస్తులో బాప్తీస్మం పొందిన వారు క్రీస్తును ధరించుకున్నారు. దేవుడే నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతో అభిషేకించెను (అపొ. 10:38).

2. రెండవ పైపు భాగము జ్ఞానము

అసాధ్యమైనవి సాధ్యముచేయు సమర్ధతను జ్ఞానమందురు. ఇది మన శక్తికి మించినది. దేవుని తలంపులను బట్టి పొందిన అనుభవము.

3. మూడవ పైపు భాగము వివేకము లేదా అవగాహన

ఇది జ్ఞానముతో జతచేయబడినది. పరలోక ప్రణాళికను ఉన్నదున్నట్లు నెరవేర్చునేర్పు. పౌలు దీనిని వివరంగా తెలిపారు. మీ మనోనేత్రాలు వెలుగింపబడి శక్తి మహాత్యాలను గూర్చి తెలిసికొనుట (ఎఫెసీ 1:17-19).

4. ఆలోచన నాల్గవపైపుగా చూస్తాము

ఇది ఆది అంతమైన క్రీస్తును సూచిస్తుంది. నిరంతరము దేవుని ఆలోచన మనలో నిలవాలి. దేవుని నూతన ఉద్దేశ్యములు మనకు తాజాగా తెలియజేయబడుట అత్యవసరము. ఆయన హృదయాలోచనలు గ్రహించాలి.

5. ఐదవ పైపు భాగము బలము

యెషయా 9:6 లో క్రీస్తు నామాలలో బలవంతుడైన ప్రభువు అన్నారు.

6. ఆరవ పైపు భాగము తెలివి

ఇది దేవుని లోతైన తలంపులను తెలియజేయును. విధేయతలో క్రీస్తును గూర్చి జ్ఞానము వివేకము గ్రహించినపుడు తెలివిగల అనుభవాలు దేవుని నుండి పొందగలము. అసాధ్యమైనవి సాధ్యం కాగలవు. ఆయన సంప్రదింపులన్నీ ఆనందం కాగలవు. దేవుని ద్వారా సమస్తం చేయగలము.

7. చివరిగా దేవుని యందలి భయభక్తులు

దేవుని గూర్చిన జ్ఞానం వివేకము తెలివి ఇవి గ్రహించగానే క్రీస్తును ప్రేమిస్తూ భయము భక్తితో ఆరాధించ ధన్యత పొందగలము. క్రీస్తు గూర్చి తెల్పుటకు గతంలో మోషేను జెరుబాబేలు ద్వారా వాక్యం ద్వారా దీపస్థంభాల గూర్చి వివరించుట మన ఆత్మీయ అభివృద్ధి కొరకే. దేవుని శక్తి ప్రభావం ఏడు ఆత్మల గుండా ప్రవహించు రీతి అత్యద్భుత అనుభవం. క్రీస్తు పని పూర్తి కాలేదు. రక్షణ అనే ఈ దీపము శాంతి కలిగించు గది ఆత్మదీపం వెలిగించుకోవాలి. దేశదేశాలు ఖండఖండాలుగా ఈ ప్రజ్వలించే జ్యోతిని చూపి చీకటిలో ఉన్న ప్రజలను వెలుగులోనికి రప్పించుటలో శ్రమించాలి. ఈ గొప్ప దర్శనం పొందిన మిల్లరువంటి భక్తుల అనుభవాలు అందరూ పొందాలి. ఇదే భూదిగంతాలవరకు సాక్షులుగా ఉండుటలో దాగిన ఆత్మీయానుభవాలు నమ్మాలి, చాటాలి.

## ఏడు ఆత్మలు – ఏడు బావులు

ఇస్సాకు త్రవ్విన బావులు పరిశుద్ధాత్మ ఏడు నదీప్రవాహాలు సంఘము అందుకొని అది చేరు గమ్యము ముందుండి దేవుని విశాలత గ్రహించాలంటే ప్రకటన 1:8 – నేను అది అంతమునై యున్నాను. "అల్ఫాయు ఓమేగయును నేనే." దేవుని చిత్తం ఆయన భక్తుల ద్వారా చాల స్పష్టంగా తెలిపారు. "నా ఆలోచన నిలుచుననియు, నా చిత్త మంతయు నెరవేర్చుకొనేననియు చెప్పుకొనుచు,



ఆదినుండి నేనే కలుగజేయు వాటిని తెలియజేయుచున్నాను. పూర్వకాలమునుండి ఇంకా జరగని వాటిని గూర్చి నేనే తెలియ జేయుచున్నాను (యెషయా 46:10). నిన్న నేడు ఏకరీతిగా ఉండువాడు క్రీస్తే. బావులు పూడిపోగా తతిరిగి త్రవ్విన బావులను ఫిలిష్తీయులు పూడ్చివేసారు (హెబ్రీ 13:8).

తండ్రి బావులు తిరిగి ఇస్తాడు. త్రవ్వు అను భావమేమనగా గతంలో మన పితరులైన జాన్ వెస్లీ, మార్టిన్ లూథర్, వంటి ఆత్మీయ తండ్రులు వెలిగించి ఆరిన దీపాలు. తిరిగి వెలిగించి అలనాటి ఉజ్జీవ జ్వాలను ఉజ్వలంగా ప్రజ్వరిల్ల జేయుట. ద్వితీ 29:29లో దేవుని రహస్యాలు బహిరంగపర్చబడునని చెప్పబడిన రీతిగా గతంలో విశ్వాసులకు కాధరీన్ కాల్‌మేన్, స్మిత్ విగ్గలే వర్త్ వంటి ఉజ్జీవాన్ని తెచ్చిన విశ్వాస వీరులు పొందిన అభిషేకాన్ని మిల్లరు వంటి భక్తులు పొందుట. "కుదురుబాటు కాలము వచ్చునని ప్రవక్తలు నోటితో తెల్పారు" (అపొ. 3:21). ఆ కాలము ఈ రోజుల్లో చూడగలము.

ఫిలిష్తీయులు సైతాను అనుచరులని గ్రహించాలి. భూమి లేదా నేల మానవుడు మట్టితో చేయబడిన స్థితి తెల్పుతుంది. శత్రువు మనుష్యులను పెళ్ళగించుట అలనాటి బాధల పాత ఆచారాలు ఆధ్యాత్మికతను పూడ్చిపెట్టుట సైతాను పని. ఆ నీటి ప్రవాహాన్ని పురుద్ధీకరించు పని ఇస్సాకు చేసిన రీతిగా పాత పేర్లును తిరిగి స్థిరపరుస్తూ మూడు క్రొత్త బావులను త్రవ్వినట్లుగా గ్రహిస్తాము. మిల్లరు జీవితంలో 10, 12 సంవత్సరాలు ఆత్మీయ ఉజ్జీవాన్ని అనుభవించిన తర్వాతే ప్రభువు తిరిగి మరలా ప్రోత్సహించారు. "మిల్లర్, నీవింకను ఎదుర్కోగల ఆత్మీయ అనుభవాలెన్నో ముందున్నాయి. సిద్ధంగా ఉండు" మహిమనుండి మహిమలోనికి ప్రవేశించుట విశ్వాసికి అవసరమని ప్రభువు మిల్లరుకు తెల్పారు. "మహిమ నుండి అధిక మహిమను పొందుచు ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగనే మార్చబడుచున్నాము" (2 కొరింథీ 3:18). ఆ అనుభవము నాకు క్రీస్తు

మనలో నుండి ఆంతర్య పురుషుని బలపర్చుచు, క్రొత్త గొప్ప అనుభవాలని కోరుచున్నారు.

జెరుబ్బాబెలు, జనులందరి మనస్సుని ప్రేరేపించగా మందిరపు పని పూనుకున్నారు (హగ్గయి 1:14). గతంలో పూడిన బావులు త్రవ్విన రీతిగా త్రవ్విన బావులలో నీటి ప్రవాహాన్ని నేడు సైతాను ఆపలేడు. ఎందుకనగా త్రవ్వువారు భక్తులు. క్రీస్తు నామంలో లేచారు. వీరు సైతానును ఎదిరించు సమర్థులు. క్రీస్తు దర్శనంలో మిల్లరుతో చెప్పినదేమనగా "మిల్లర్, నేడు అనేక మంది చెవులు పూడిపోయాయి, అవి తెరవాలి. ఎలా తెరుస్తావనగా శక్తిగల ప్రసంగాలు మాత్రమే ఆ పూడిన చెవులని తెరుస్తాయి." ఆత్మాభిషేకం గలవారికే సాధ్యము. జాన్ వెస్లీ నోటిని అభిషేకించగా ఆ మాట విన్నవారు ఆత్మతో నింపబడ్డారు. దేవుడు ఆరంభించిన వాక్య ఖడ్గముతో చేయు పరిచర్య ముగించు వరకు దేవుని కృప పనిచేస్తూనే ఉంటుంది.

## ఏలీయా, ఎలీషా అభిషేకానుభవం

1రాజులు 19 అధ్యాయం - ఏలీయా ఎలీషాను సేవకు పిలిచి దుప్పటి వేయగా అతని ఎద్దులను, పొలాన్ని మరచాడు. తక్షణం వెంబడించాడు. మిల్లరు జీవితంలో ఒక పెద్ద ఎలక్ట్రిక్ వ్యాపారం ఆరంభించదలచిచాడు. టెక్సాస్‌లో గొప్ప ఇల్లు కావాలని ఆశించాడు. కాని దేవుని దృష్టిలో మరొక గొప్ప ఉద్దేశం ఉంది. "ఏలీయా దేవుడెక్కడ" అని తెలిసికొనే తపన కలిగిన ఎలీషా గొప్ప రీతిగా ఆత్మీయ అభిషేకాన్ని పొందాడు. దేవుడు వాక్యాన్ని తిని శక్తిని పొందాలని కోరుచున్నాడు (2 రాజులు 2:9-14).

"నీకు కనబడినది భక్షించుము. పోయి ప్రకటించుము" (యెహెజ్కేలు 3:1-2). ఇదే రీతిగా ఉన్నాము. మిల్లరు జీవితంలో అదే అనుభవాన్ని



ప్రభువిచ్చాడు. ఇస్సాను త్రవ్విన బావుల వివరాలున్నాయి. షేబా, బెయెర్షెబా అని పేరు ఏడు బావులు అనే పేరుగల బావి. ప్రమాణం అని కూడా అర్థము గలదు (ఆది 26:33). నేటికీ ఆ బావి ఉంది. అది తృప్తి పరుస్తుంది, నెరవేర్పు నిస్తుంది. ప్రతి విశ్వాసి అభిషేకానుభవంతో బరువైన వాక్యము గల పరిచర్యతో గొప్ప శక్తి వెలువడుతుంది. సమూయేలు తరమును లేపాలి, "దేవుడు సమూయేలుకు తోడై యున్నందున అతని మాటలు తప్పిపోలేదు" (1సమూయేలు 3:19). ఆత్మాభిషేకానుభవంలో మన మాటలు తప్పిపోరాదు. "అరణ్యము ఫలభరితమైన భూమిగాను, వృక్షదనముగా ఉండును" (యెషయా 32:15-17). ఏ స్థితిలో ఉన్న వారైనను మార్పు చెంది ఫలించువారు కావాలని దేవుని అశ.

ఆయన మహిమ గుణాతిశయములను ప్రకటించు బాధ్యత మనపై ఉంది (2పేతురు 1:4). అవధులు లేని ఆత్మాభిషేకంలో క్రీస్తు పరిచర్యకై అభిషేకాన్ని మిల్లరునకే కాక అనేకులకు ఇవ్వాలని ఆశిస్తున్నారు. క్రీస్తును మించిన అద్భుతాలు చేస్తారన్న వాక్యం నెరవేర్పు తరంలో మనమున్నాము. నేటి సంఘము చేయు గొప్ప కార్యాలను బట్టి మైమరచు అనుభవానికై క్రీస్తు ఎదురుచూస్తున్నారు మనం సిద్ధమా?

## ఏడు ఆత్మలలో ప్రథమ ఆత్మ

## ఆయన సన్నిధి ఆత్మ నాపై ఉన్నది

మిల్లరు జీవితంలో ఆత్మ ఉనికి చాలా స్పష్టంగా గ్రహించేవాడు. క్రీస్తు సన్నిధి ద్వారా మిగిలిన 6 అనుభవాలను పరిశుద్ధాత్మ ప్రవాహం గ్రహించుకోవాలి అని తెలిపారు. ఆత్మ నిలచి యున్నది అనే మాట విలువైనది (యెషయా 11:2). అదే మాట యెషయా మరొక సందర్భంలో తెలిపారు. "ప్రభువగు దేవుని ఆత్మ నా మీదికి వచ్చియున్నది" (యెషయా 61:1). బీదలకు సువార్త ప్రటించు

ఆత్మయే కిరీటము వలె ధరించు అనుభవమే ఆత్మ నిలుచుట. "మహోన్నతుని చాటున నివసించువాడే సర్వశక్తుని నీడను విశ్రమించువాడు" (కీర్తన 91:1). దేవుని నీడలో విశ్రమించుట ఎంత భాగ్యము!

## మిల్లరు అనుభవం :

ఒకరోజు ఆత్మతో నింపబడి వేదికపై ప్రసంగించుచుండగా ఒక స్త్రీ చేరింది. "అయ్యా మీరు దేవుని నుండి పొందిన శక్తి నాకు కావాలి." మిల్లరు వెంటనే గ్రహించాడు. దేవుని సన్నిధి ఉనికి ఆత్మ నింపుదల పొందాలంటే, అవిరామంగా, దీక్షతో అచంచల విశ్వాసంతో ఉపవాస ప్రార్థనల ద్వారా, ఆరాధన స్తుతి ద్వారా క్రీస్తుతో నుండు శక్తిని పొందాలి. అది తప్పక క్రీస్తును వెంబడించిన శిష్యులతో ఇతరులు క్రీస్తుతో తిరిగినవారు కారా? అన్నట్లు తప్పక గుర్తించగలరు. అట్టి తపన, అభిలాషకావాలి.

## క్రీస్తు అందించే ఆత్మాభిషేకానికి ప్రధాన షరతులలో ఒకటి

క్రీస్తులో నిలిచియుండుట. యెషయా 11:1 – మొద్దునుండి చిగురు పుట్టును, దానివేరుల నుండి అంకురము ఎదిగి ఫలించును. యోహాను 15:5 – "ద్రాక్షవల్లిని నేనే తీగెలు మీరు." ఆయనను అంటుకట్టబడి సారాన్ని గ్రహించి ఫలించాలి. 1 పేతురు 1:3,4 – పరిశుద్ధాతలో పాలివారం కాగలము. రోమా 11:16-17 – యుద్ధంలో మొదటి పిడికెడు పరిశుద్ధమైనదైతే ముద్దంతయు పరిశుద్ధమే. క్రీస్తుతో మనం పరిశుద్ధులమనగుదుము. చెట్టు వ్రేళ్ళనుండి కొమ్మలకు జీవం ప్రవహిస్తుంది. దేవునిలోని పరిశుద్ధత ప్రేమ స్వభావమే.

దేవుని శక్తి సంపద అంతము లేనిది. ఆ సారాన్ని మన జీవితాల్లో చూపించి ఫలభరిత జీవితం జీవించాలి. ఆ కొమ్మలమైన మనము చెట్టువలె జీవముగల భాగమైయున్నాము. ఆత్మీయ ఫలాలు గూర్చి పౌలు చెప్పాడు. గలతీ 5:22లో



తొమ్మిది ఫలాలు విలువైనవి. పైనుండి లభించేవి మూడు, మనలో నిలిచేవి మూడు, ఇతరులకు అందించేవి మూడుగా విభజింపగలము. క్రొత్త తైలముతో అంటు దేవుడు బాప్తీస్మ సమయంలో నిత్యం నిలిచే నదివలె ప్రవహించు గంభీర ప్రవాహ బలముతో అద్భుతాలు, సూచక క్రియలు, సైతానుపై జయం అనే అద్భుత దీవెనలు క్రీస్తునుండి పొందగలమని నమ్మాలి (కీర్తన 92:10).

జెకర్యా 4:1-14లో స్వచ్ఛమైన నూనె ఒలీవ చెట్లునుండి లభించగా దీపం నిత్యం వెలుగునట్లు మనలో జీవము ప్రజ్వలిల్లాలి. అదే ప్రజ్వలిల్లు ప్రకాశాన్ని మోషేలో ఉండుట ఇశ్రాయేలీయులంతా చూచారు. ముఖ చర్మము ప్రకాశించింది. మోషేను సమీపించుటకు వెరచిరి (నిర్గమ 34:29). ఆత్మచే ఆ పోలికగా మనము మార్చబడుచున్నాము (2 కొరింథీ 3:8).

## మిల్లరు స్వీయ అనుభవం

నీ వెలుగునకు జనములు నీయొద్దకు వచ్చెదరు. రాజులు నీ ఉదయ కాంతికి వచ్చెదరు (యెషయా 60:1-3). మిల్లరు సేవానుభవములలో ఒకసారి సీదారు రాపిడ్స్, ఆమోవా సిటీలో మీటింగు జరిగింది. ఆత్మానుభవంతో నిండిన అనుభవం కలిగింది. 10 లేక 20 మంది ఇనుప కుర్చీలనుండి లేచి క్రింద పడిపోయారు. నదివలె ఆత్మీయ ప్రవాహం ఉనికి కలిగింది. గతంలో ఇటువంటి మీటింగులు జరిగినపుడు 5 అగ్ని మాపక దళాల ట్రక్కులు వచ్చాయట "ఏమయింది?" అని అడిగారట. మీ టెంటు మంటల్లో ఉండగా చూచాం అన్నారట. మరియా ఉడ్ వర్ఫ్ ఎట్టర్ (1844-1924) దేవునిచే ఘనంగా వాడబడింది. ఎన్నో వేలమంది ఆత్మలు రక్షించబడ్డాయి. ఎన్నోవేలమంది రచనలద్వారా ఆత్మీయ బలాలు పొందారు. ఆ పరిసరాల్లో 2,5 మైళ్ళ మేరకు ప్రభావం నిలిచి ఉండేదట.

స్మిత్ విగిల్ వర్త్‌గారి సేవలో ఆయన రైలు ప్రయాణంలో ఉండగా ప్రతి ఒక్కరూ రక్షింపబడ్డారట. కాథరీన్ కాల్ మేన్ అద్భుత వరాలు గల విశ్వాసి. ఆమె బిల్డింగులో నడుస్తుండగా వంటవాడు ఆత్మను గ్రహించి స్పందించాడట. దేవుడు కోరే విశ్వాసి అట్టి దేవుని సన్నిధి అనే ఉనికి పొందాలనే కోరుచున్నారు. మొదటి క్రైస్తవులలో పేతురు, యోహాను సేవ గణనీయమైన ఆత్మాభిషేకానికి గుర్తు. దేవుని మహిమ మన ద్వారా ప్రదర్శించాలని కోరిక గలిగి ఉన్నారు. ఆయన సన్నిధి వారితో ఉన్నందున అద్భుతాలు చేసారు. పేతురు నీడను కోరారు. పౌలు సేవలో కూడా చేతిరుమాళ్ళు తాకాలన్న ఆశతో క్రీస్తు ప్రసన్నతను క్రీస్తును ప్రేమించిన వ్యక్తులలో స్పష్టంగా చూచారు.

క్రీస్తు ప్రభువు అంతములేని రాజ్య వారసులగుటకు ప్రవేశము దేవుడే మనకు ఇస్తున్నాడు (2 పేతురు 1:11). పేతురు, పౌలు పొందిన ఈ ఆత్మాభిషేకాను భవాలను మనమంతా నిరంతము పొందుటకు ప్రయాసపడుట ధన్యమైన అనుభవం కావాలి.

## 2. జ్ఞానాత్మ

దేవుని సింహాసనం వద్ద ఉన్న ఏడు ఆత్మలలో రెండవది జ్ఞానము. మిల్లరుకు దర్శనములో దూతద్వారా అందించిన బైబిలు వాక్యాలు ఆధారంగా యెషయా 11:2; ప్రకటన 4:5 అనుభవాలను నూతన అభిషేషంలో తాజా అనుభవాలతో ప్రకటించుటకు క్రీస్తు మిల్లరును బలపర్చాడు. నీలో ఈ ఏడాత్మలు నదివలె ప్రవహించాలన్నారు. ఒకరోజు మిల్లరు విన్ని టెక్సాస్ అనే పట్టణములో ప్రసంగిస్తుండగా పరవశుడయ్యాడు. ఒక్కసారిగా ప్రభువు స్వరంతో ఒక పదాన్ని పలుకట ఆరంభించారు. అది ఒక పేరాగ్రాఫ్‌గా రూపొందింది. అది ఐదు రొట్టెలు రెండు చేపలు అభివృద్ధి అయినట్లు పెరుగుచూ, అనేక పేరాలుగా



చివరకు పుస్తకాలుగా దొంతరలుగా నిలిచాయి. ఒక్కొక్క పుస్తకము మిల్లరును సమీపించసాగాయి. వివేకాత్మ అతనిలో సూటిగా పనిచేయసాగింది. వివేకాత్మకు వివేకమనే వరానికి తేడా ఉంది. ఏడు ఆత్మలలో ఉన్న వివేకము, ఆత్మీయవరాలు 1 కొరింథీ 12:8 లో గల వరాలకు తేడా ఉంది.

ఒకరోజు మిల్లరు యథావిధిగా ఉదయము 5 గంటల ప్రాంతంలో పనికి వెళ్ళాడు. అతని ట్రక్కులో నూనె అయిపోయింది. ఆ క్షణంలో ఆత్మలో పరవశుడయ్యాడు. దేవుని ఉనికి ప్రసన్నత స్పష్టంగా అనుభవించాడు. మిల్లరు మనస్సులో తనకేమి సంభవిస్తుందో అర్థమయింది. అంతలో మెల్లని స్వరము వినిపించింది "మిల్లర్, వెనక్కు తిరుగు" శరీరంలో వెంట్రుకలు గగుర్పొడిచాయి. దేవుని స్వరంగా గుర్తించిన మిల్లరుకు వింతకాంతి కన్పించింది. రంగురంగులుగా ఉన్న ఆకాశంలో ఎన్నో నక్షత్రాల కాంతి దేదీప్యమానంగా కళ్ళు మిరిమిట్లుకొల్పు రీతిగా కనిపించాయి. అందులో ఒక నక్షత్రము కదిలింది. అది తూర్పు నుండి పడమరకు పయనించగా మిల్లరు వెంబడించాడు. ఆ క్షణం సార్వభౌముడైన అత్యంత మహిమాన్వితుడైన సృష్టి కర్త ఔన్నత్యమును గూర్చి అవగాహన కలిగింది.

ప్రభువు నన్ను గుర్తించి ప్రేమించే ఆత్మాభిషేకముగల దేవుని సేవకుడిని నేనేనా? మిల్లరు నేనా? అని ప్రశ్నించుకున్నాడు. చెప్పనశక్యముకాని ఆరాధనా భక్తిపారవశ్యంతో ఆ ప్రభుని బంగారు పాదాల ఎదుట సాగిలపడ్డాడు. పెదవులు విప్పాడు. మెల్లగా ప్రార్థించాడు "ప్రభువా, నా సమస్తము నీకిస్తాను. నా జీవితము నీకే అంకితము. సదా నేను నిన్ను సేవిస్తాను". ఆ దర్శనము తర్వాత మిల్లరు జీవితం మరొక మలుపు చేరింది. క్రొత్త ఆత్మాభిషేకానుభవంలో మరొక మెట్టు ఎక్కాడు. మిల్లరున్న గదంతా మహిమతో నిండింది. అసాధారణ జ్ఞాన సంపదగల దేవుని జ్ఞానము పొందిన అనుభవం మిల్లరును క్రీస్తుకు మరింత సన్నిహితుడిని

చేసింది. ఆ క్షణం నుంచి బైబిలు ఆధార గ్రంథాలున్న లైబ్రరీలో గల పుస్తకాల సందేశాలన్నీ చదవాలన్న తీవ్ర వాంఛ కలిగింది. ఆ తపన సన్నటి మంటలా ఆరంభించి తనను దహించేసింది.

పాస్టర్లందరి వద్ద ఉన్న ఆధ్యాత్మిక పుస్తకాలన్నీ అడిగి చదువుట ఆరంభించాడు. దేవుని గూర్చిన జ్ఞానము, ప్రేమను గ్రహించుట ఆరంభించాడు. ఈ వాక్యం అతని స్వంతమయింది.

ఎఫెసీ 3:17-19 – "క్రీస్తు ప్రేమలో లోతు, ఎత్తు, పొడవు, పరిమితి గ్రహించు జ్ఞానముతో దైవత్వం నిండి ఉండాలని పౌలు కోరిక. ఎవరు దైవాత్మాభిషేకం గలవారై జ్ఞాన సమృద్ధి కలిగి ఉంటారో వారు అయస్కాంతం వలె ఇతరులను ఆకర్షించగలరు. మహిమ ప్రకాశత గల దేవుని ప్రసన్నత వారి ఉనికితో గుర్తించగలరు. జ్ఞాన సంపదలు వారిలో గుప్తమై ఉంటాయి. దేవుని జ్ఞాన సముద్రం నుండి ప్రవహించే సంపద, దేవుని సన్నిహితంగా జీవించే వారిపై ప్రవహిస్తూ ప్రభావితం చేస్తుంది.

"నాకు అతను తెలుసు" లేదా "నాకతను చాలా బాగా తెలుసు, ఎరుగుదును" ఈ రెండు మాటల్లో తేడా ఉంది. బండ చుట్టూ తిరుగటకన్నా, బండ సందుల్లో దాగుట శ్రేష్టము. జ్ఞానాత్మ నిర్వచనము.

"తన జ్ఞానము చేత ఆయన ఆకాశమును కలుగజేసెను (కీర్తన 136:5). ఈ సమర్థత ఎట్లు లభిస్తుంది? ఏ పాఠశాలలో చదువుకోవాలి? జ్ఞానము నేర్పు అనవచ్చు. అనుదిన జీవితంలో దేవుని వాక్యాన్ని ప్రయోగించుటయే జ్ఞానము. అదియే సంతోషకరమైన విజయవంతమైన సమృద్ధి గల జీవితాన్నిస్తుంది. అందువల్ల పరిశుద్ధాత్మను ఆహ్వానిస్తాము. దేవుని సింహాసనం నుండి ప్రవహించేది ఈ ఆత్మయే. కేంద్రంగా ఉన్న పైప్ నుండి వస్తుంది.



## జ్ఞానాత్మ ప్రయోగము

ఒకని కడుపులో నుండి జీవజలములు ప్రవహిస్తాయని క్రీస్తు తెలిపారు (యోహాను 7:38). జ్ఞానము సృజనాత్మక శక్తి అది నిరవధికంగా ఏకధారగా ఎడతెగక నిత్యం ప్రవహించే ప్రవాహం.

ఈ జ్ఞానాత్మ మనలో నుండి, మన ద్వారా మన చుట్టూ ఉండవలెను. అపరిమితమైన మహాత్యాన్ని గ్రహించాలి (ఎఫెసీ 1:19). మిల్లరు అనుభవంలో గత మూడు సంవత్సరాలలో అవధులులేని ఆత్మీయ నదీ ప్రవాహంవలె అందుకున్న అభిషేకంతో ఎన్నో అద్భుత కార్యాలు తన సేవలో జరుగుట, దేవుని ఘనపర్చుట చూచిన వారంతా "అరె, మిల్లరు మనకు తెలిసిన వ్యక్తిగా లేదు. ఎంత గొప్ప శక్తిని పొందాడో" అని ఊహించలేక పోవురీతిగా ఆశ్చర్య చకితులగుట క్రీస్తు మహిమయే అని క్రీస్తును కీర్తించేవారు "నాలో ఉన్న ఆత్మకు అవధులు లేవు. నేనింత సమర్థవంతంగా పనులు చేస్తున్నానని కాదు. ఏ రీతిగా జ్ఞానాత్మ ప్రవాహాన్ని పొందగలిగానో ఆలోచిస్తున్నాను" మిల్లరు స్నేహితులతో చెప్పేవాడు.

అనేకులు ఆయన బోధ విని ఆశ్చర్యపడి "ఈసంగతులు ఇతనికి ఎక్కడ నుండి వచ్చెను? ఇతనికి ఇవ్వబడిన ఈ జ్ఞానమెట్టిది? ఇతని చేతులవలన ఇట్టి అద్భుతములు చేయబడుచున్నవి? ఇదియేమి? ఇతడు మరియ కుమారుడు కాడా?" క్రీస్తు వాడుకొను మనుష్యులు లోకాన్ని తల్లక్రిందులు చేయువారైయున్నారు (మార్కు 6:2). మూడు తరాలుగా మద్యపానానికి బందీలయిన కుటుంబంలో అతి పేదరికాన్ని చవిచూచిన మిల్లరును దేవుడు తన ఘనమైన పాత్రగా అనుగ్రహాన్ని చూపినందుకు చాలా కృతజ్ఞత కలిగి ఉండేవాడు. ఈ అనుభవాలు మిల్లరుకు విలువైన పాఠాలని నేర్పాయి. ధనము తనకు ఆశలని కలిగించలేదు. ఎన్ని ఉన్నా తనకు లోకం వెలితిగానే తోచేది. దేవుడు నాకిచ్చిన ఆత్మీయాభిషేకానికి

ఎప్పుడూ డబ్బుతో విలువ కట్టలేదు.

## జ్ఞానము వల్ల లాభము దీర్ఘాయువు లభిస్తుంది

ప్రభువు తరుచుగా మిల్లరుతో మాట్లాడేవాడు. “కీత్ మిల్లర్, మానసిక ఒత్తిడివల్ల అనేకులు శాశ్వతంగా మరణిస్తున్నారు. నా జ్ఞానాన్ని వాళ్ళు ఆశ్రయించి ఉంటే వారు బాగుపడేవారు. నా కుమారుడా, నీవు ఆలకించి నా మాటలను అంగీకరించిన యెడల నీవు దీర్ఘాయుష్మంతుడవగుదువు (సామెతలు 4:10). చాలామంది స్వంత జ్ఞానంతో జీవించాలని ఆశిస్తారు. కానీ అంతా వ్యర్థమే. ప్రతి విశ్వాసి పట్ల దేవునికొక ప్రత్యేక ప్రణాళిక ఉంది. మనము చేయకలిగిన సమర్థత కంటే మించిన పనిచేయించు నేర్పు దేవునికే ఉంది. మన దర్శనం ద్వారా కొట్టుకొని పోగలము లేదా, ఒక్కసారి మనలకు ఒక్క పోటుపొడిచి కిక్‌చేసి తిరిగి ఆయన కోరిన మార్గంలో మనలను నడిపించుకోగలరు. మనము సవ్యంగా జ్ఞానాత్మతో సాగిపోగలము.

ప్రయాసపడి భారంతో ఉన్నవారికి విశ్రాంతినిచ్చేది దేవుడే నా కాడిసుళువు, నా భారం తేలికైనదని క్రీస్తు స్పష్టంగా తెలిపారు (మత్తయి 11:29-30). సాత్వీకుడను, నా నుండి నేర్చుకోమన్నారు.

## దైవకృప అను ఆభరణం ధరించాలి

దయాకిరీటమును ధరింపచేయువాడు దేవుడే. ఆ కిరీటము వల్ల మహిమ ఘనత ప్రభువుకు చెందుతుంది. “నా కుమారుడా కృపయందు బలవంతుడవ ్రకమ్ము” (2 తిమోతి 2:1) అని ప్రభువే సెలవిస్తున్నాడు. కృప అనే కిరీటము మనకు ఆత్మద్వారా ధరింపచేయగా ఆ దేవుని శక్తితో జ్ఞానముగల ఆత్మను పొందగలము. స్వంత శక్తితో సమర్థతలో ఏమీ చేయలేము. మోషే తన ముఖానికి ముసుగునుబట్టి దేవుని మహిమ మరుగుపర్చబడింది. దేవుని ధ్యాసలోనే



ఉంటాము గానీ స్వంత భావాలకెన్నడూ చోటివ్వము. క్రీస్తు ధరింపజేయు కృపా కిరీటము బరువువల్ల ఆయన స్వభావాన్ని ఆయన నైజాన్ని ఆయన శక్తినిపొందు కోగలము.

## జ్ఞానం అను ఆత్మ నింపుదలతో లభించు శాంతి

సామెతలు 3:13-20 -

1. జ్ఞానము సంపాదించినవాడు ధన్యుడు
2. వివేచన కలిగిన నరుడు ధన్యుడు
3. వెండికంటే జ్ఞానం మేలు
4. అపరంజికంటే జ్ఞానం మేలు

జ్ఞానంలో దేవుడు భూమిని స్థాపించాడు. వివేకంతో ఆకాశ విశాలం స్థిరపరిచాడు. తెలివివల్ల అగాధజలములు ప్రవహిస్తున్నాయి. జ్ఞానంవల్ల దీర్ఘాయువు ధన ఘనతలున్నాయి. దేవుని త్రోవలు క్షేమకరములు శాంతిలో నిండినవి. ఎన్నోసార్లు క్రీస్తు శిష్యులను ఆశ్చర్యపరిచాడు. అంజూరపు చెట్టు శపించగా ఎండిపోవుట. సముద్రములో తుపానును అణచుట. సీజరు పన్ను చెల్లించుటలో విజ్ఞానం చూపుట, ఆశ్చర్యకరమైన బోధలను బట్టి శిష్యులు విస్మయమొందారు. చివరకు మూడు సందర్భాల్లో చనిపోయిన యాయీరు కుమార్తె, నాయిని విధవరాలి కుమారుడు, లాజరు మరణం నుండి జీవాన్ని పొంది ఆశ్చర్యపర్చాడు.

క్రీస్తును ప్రేమించిన స్త్రీ, స్తెఫెను జీవితంలో అతని బోధలకు జ్ఞానమునకు ఆశ్చర్యపడ్డారు (అపొ. 6:10). క్రీస్తు మంచి సలహాలనిచ్చారు. “ఏమి సమాధానం చెప్పాలో చింతించవద్దు మా విరోధులందరు ఎదురాడుటకును, కాదనుటకును వీలుగాని వాక్కును జ్ఞానమును నేను మీకు అనుగ్రహింతును (లూకా 21:15).

ఎంత మంచి మాటను ప్రభువు మనకందించి జ్ఞానముతో ఈ లోకంలో బ్రతకాలని పాములవలె వివేకం పావురాలవలె నిష్కల్మషంగా బ్రతకా లన్నారు. ఎంత మంచి దేవుడు మనకున్నాడు! యెషయా దేవుని జ్ఞానాన్ని గ్రహించిన జ్ఞాని ప్రవక్త గనుక చక్కని వివరాన్ని ఇచ్చారు (యెషయా 50:4).

“అలసిన వానిని మాటల చేత ఊరడించు జ్ఞానము నాకు కలుగునట్లు శిష్యునికి తగిన నోరు యెహోవా నాకు కలుగచేసియున్నాడు. ఎంత గొప్ప ఆయుధాన్ని ప్రభువు మనకిచ్చారో గ్రహించగలరా?

ఈ సామాన్యుడైన దానియేలు కు ఈ జ్ఞానం ఏరీతిగా కలిగింది. దేవుడు అభిషేకములో అందించిన జ్ఞానాత్మగా నమ్మాలి (దానియేలు 12:3). బుద్ధిమంతులైతే (జ్ఞానం గలవారైతే) ఆకాశ మండలములోని జ్యోతులను పోలినవారై ప్రకాశించెదరు. నీతిమార్గము అనుసరించి నడుచుకొనునట్లు ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు ప్రకాశిస్తారు. దానియేలు నీవు గ్రంథము ముద్రించుము.”

## జ్ఞానాత్మ వివేకంగల జీవితాన్ని ప్రసాదిస్తుంది

నీ జీవితాన్ని నీ సమర్థత, నీ విద్యనుబట్టి పరిమితం చేసికోరాదు. దేవుని నీ నోట తన మాటలుంచినపుడు ప్రజలు దేవుని మాటలుగా తప్పక గుర్తించగలరు. ఇశ్రాయేలీయులకు అనగా వారికి బోధించుటకు ఉపకారత్మను దయచేసితివి. నీవిచ్చిన మన్నాను ఇయ్యక మానలేదు (నెహెమ్యా 9:20). ఉపకారిగా ఉండుట కృపావరాలలో ఒకటి 1 కొరింథీ 12 అధ్యాయములో వివిధ వరాల వివరాలు ఉన్నాయి. అవి దేవుని దానము కాదా!

దావీదు దేవుని జ్ఞానంను వర్ణించాడు. గర్భంలో పిండముగా వెదుగుట భయం ఆశ్చర్యం కల్గిస్తుందన్నాడు (కీర్తన 139:14-18). మన తలంపులు



పుట్టకమునుపై దేవునికి అన్నీ తెలుస్తాయని గ్రహించాడు. మనము క్రీస్తునందు సృజింపబడిన వారమై ఆయన చేతిపనియై యున్నాము (ఎఫెసీ 2:10). నేనే ముందుగా మిమ్ములను ఎన్నుకున్నానని క్రీస్తు తెలిపారు (యోహాను 15:15-16). నాలో ఫలించాలి అని కూడా అన్నారు. అన్ని ఐశ్వర్యాలకన్నా జ్ఞానం గొప్పదని సొలోమోను జ్ఞాని గనుక తెలిపారు.

మిల్లరు ప్రసంగాల్లో జ్ఞానాత్మ నదీ ప్రవాహంతో పాలిభాగస్తులు కమ్మని ఆహ్వానించగా అనేకులు జ్ఞానంలో అనేక అనుభవాలు పొందారు. వారి వ్యాపారాలు ఫలభరితమై మిల్లరు అనాధాశ్రమానికి 15 వేల డాలర్లు పంపిన విశ్వాసి ఎంతో దీవెన పొందాడు. అలా ఎందరో ఆశీర్వాదించబడ్డారు.

## జ్ఞానాత్మ ద్వారా అహరోను యాజక వస్త్రాలానుభవం పొందుట

అహరోనుకు పరిశుద్ధ వస్త్రాలు ధరించాలని తెలిపారు. అతనికి అలంకారమును ఘనతయు కలుగునట్లు ప్రతిష్ఠిత వస్త్రములు కుట్టవలెను. అతని వస్త్రములు కుట్టుటకై నేను జ్ఞానాత్మతో నింపిన వివేక హృదయులందరికీ ఆజ్ఞ ఇమ్ము (నిర్గమ 28:2,3). రంగులు దారాలతో సహా దేవుడే బ్లూ ప్రింటు ప్రణాళికా విధానాలు తెల్పారు. దేవుడెన్నడూ అబద్ధాలు చెప్పరు. మనలో నేర్పును నేర్పించగలరు. దేవుడేమి ఆజ్ఞాపిస్తారో చేయగల నేర్పును దేవుడిస్తారు. నీలో ఉంచిన జ్ఞానాత్మను బట్టి, అహా! ఇతనికి గొప్ప జ్ఞానం ఎట్లు లభించింది? దేవుని కృపా వరమేకదా! అని ఆశ్చర్యపడతారు.

## జ్ఞానాత్మ, యెహోషువాకు లభించింది

దేవుడు మోషేతో ముఖాముఖ మాట్లాడునపుడు యెహోషువా గుడారము నుండి వెలుపలికి రాలేదు. పరలోక పద్ధతిలో మందసాన్ని నిర్మించుటకు నిపుణతగల పనివారిలో యెహోషువా ప్రధముడు (నిర్గమ 33:11).

## జ్ఞానాత్మ వాక్శక్తినిస్తుంది

దాను గోత్రోకుడైన అహోలీయాబును ఇతరులకు నేర్పునట్లు వారికి బుద్ధి పుట్టించెను (నిర్గమ 35:34). ప్రభువును మనము వినయంతో అడిగి పొందుకోగల జ్ఞానాత్మ నదీప్రవాహంగా మనకు అభిషేకానుభవం కావాలనని గ్రహించాలి. "ఉపచారము దేవుడిచ్చిన సామర్థ్యం చొప్పున చేయాలి." ఇట్టి గొప్ప అనుభవాలని చదవరులంతా పంచాలని ప్రభువు మిల్లరుగారి ద్వారా బయలు పరిచిన జ్ఞానాత్మానుభవాలని గుర్తించాలి.

## ఇట్టి జ్ఞానాత్మ అవధులులేనిది

"యెహోవా ఎవరికి ప్రజ్ఞ వివేకములు కలిగ చేసినవారు దేవుడు చెప్పినట్లు చేయుదురని దృఢంగా నమ్మారు (నిర్గమ 36:1). మిల్లరు తన వ్యక్తిగతానుభవంలో ప్రజ్ఞ వివేకములు తనవంటి అయోగ్యునికందించారని అది జ్ఞానాత్మాభిషేకంగా గుర్తించి దేవుని ఘనపర్చేవాడు.

## జ్ఞానాత్మ ద్వారా సొలోమోను దేవాలయం నిర్మించుట

దావీదు అన్నాడు. "పరిశుద్ధ స్థలముగా ఉండుటకు ఒక మందిరము కట్టించుటకై దేవుడు నిన్ను కోరాడు ధైర్యంతో పనిజరిగించు" (1 దిన 28:10). "బలవంతుడవు కమ్ము" అనేమాట మంచి ధైర్యము కల్గి యుండాలనే హెచ్చరిక. దేవుడిచ్చిన ధైర్యములో సంఘము బలమైన సేవ చేయాలని దేవుడు కోరుచున్నాడు.

దావీదు సొలోమోనుతో చెప్పిన వివరాలుబట్టి ఈ మచ్చుల పని అంతయు వ్రాత మూలముగా నాకు నేర్పెను అన్నాడు (1దినవృ 28:12,19). ఆ మచ్చులన్నీ కుమారునికి దావీదు ఇచ్చెను ఈ ప్రణాళిక పరిశుద్ధాత్మ దేవుడు బయలు పర్చిన జ్ఞానాత్మయే. 1రాజులు 6 అధ్యాయంలో అన్ని వివరాలు ఆశ్చర్యం కలిగిస్తాయి.



ప్రపంచం నలుమూలల నుండి ఆ సొలోమోను దేవాలయ వైభవాన్ని అందాన్ని తిలకించుటకై వేంచేసేవారు.

దేవుడు ప్రతి చిన్న వివరాన్ని తెలియజేసినరీతిగా దేవాలయ నిర్మాణం జరిగింది. మందస నిర్మాణంలో మోషేకు దేవుడే ప్లానంతా ఇచ్చాడు. మోషేకు సొలోమోనుకు సామాన్య జ్ఞానము గలదు గానీ వారి శక్తికి మించిన పనిని దేవుడు అప్పగించి చేయుశక్తినిచ్చి శక్తిగల దేవునిగా ఘనపర్చుకున్నారు. 2 దిన 1:6 – సొలోమోను దేవునికి అర్పణగా 1000 పశువులనర్పించాడు. ఎందుకనగా నేను నేను శకికి మించిన పని పూనుకుని చేయాలి. దేవుని అనుగ్రహం కావాలని అతనుతలంచాడు. "విత్తువానికి విత్తనమును, తినుటకు ఆహారమును దయ చేయు దేవుడు మీకు విత్తనము దయచేసి విస్తరింపచేసి ప్రతి విషయంలో పూర్ణేదార్య భాగ్యముగల వారనునట్లు మీ నీతి ఫలము వృద్ధి చెందించును (2 కొరింథీ 9:10).

"నేను ఈ జనుల మధ్య ఉండి కార్యములను చక్కపెట్టునట్లు తగిన జ్ఞానమును తెలివిని నాకు దయచేయుము" (2 దిన 1:8–10). ఎంతో ఆశ తపనతో కోరికతో సొలోమోను ప్రార్థించి పొందాడు. పౌలు దేవునిని అడిగి, కావలసిన ఆత్మ సంబంధమైన కృపావరము మీకివ్వాలని ఆశిస్తున్నానని తెలిపాడు (రోమా 1:11). సొలోమోను అభ్యర్థనకు దేవుడు ముచ్చటపడ్డారు. ఐశ్వర్యాన్ని ఘనతను కోరుకోలేదు. దీర్ఘాయువు అడుగలేదు కానీ జ్ఞానం అడిగావు, అది నీ ప్రజల క్షేమము కోరిన పెద్దమనస్సు గ్రహించాను. నీకు నేను ఇవన్నీ ఆశీర్వాదకరంగా ఇస్తున్నాను. అని దేవుడే సెలవిచ్చాడు.

## జ్ఞానాత్మ నిండున క్రీస్తు

క్రీస్తు జీవితంలో ఆదివారాలు సునగోగులలో బోధించుట ద్వారా ఆయన

బాధలలో జ్ఞానాత్మానుభవాన్ని బట్టి అనేకులు ఆశ్చర్యపడ్డారు. మహాత్కార్యాలు చేయు ప్రతిభనుచూచి ఆశ్చర్యపడేవారు (మార్కు 6:2). ఎంతో నేర్పుతో ప్రతి దినము దేవుని రాజ్యము గూర్చిన వివరాలలో దేవుని మహిమపర్చువాడు.

ఎమ్మాయి గ్రామంలో క్రీస్తు మాటలు విన్న ఇద్దరు శిష్యులు గుర్తించలేక పోయారు (లూకా 24:19). వాక్యబోధలందు జ్ఞానము కనపర్చు క్రీస్తు మహోన్నతుడై యున్నాడు. జ్ఞానమందు మనుష్యుల దయయందు క్రీస్తు పెరిగారు (లూకా 2:52). క్రీస్తు జ్ఞానాత్మను వరంగా అందుకొని ప్రతి వ్యక్తి దేవుని మహిమకొరకు సాక్షాలు కావాలి.

## జ్ఞానాత్మగల పౌలు పరిచర్య

జ్ఞానాత్మ వివేకాత్మ విభిన్నమైనవి. దేవుని మహాత్యాన్ని తెలిసికోవాలని ఆశించాడు (ఎఫెసీ 1:17). సంపూర్ణ జ్ఞానం కలవారు కావాలనీ, ఆత్మ సంబంధమైన వివేకం గలవారు కావాలని ఆయన చిత్తం గ్రహించువారు కావాలని దేవుని చిత్తం (కొలస్సీ 1:9-11).

## వివేకాత్మ, గ్రహించు ఆత్మ

జ్ఞానాత్మతో పాటు వివేచనాత్మ ద్వారా మోషేకు దేవుడే సంపూర్ణ ప్రణాళికను రంగులతో సహ, ధరించు వస్త్రములు కుట్టుటలో గ్రహింపును గూర్చి సలహాల నిచ్చారు. పనివారిని ఏర్పరచి మందసమును తయారు చేయుటలో ప్రతిపనిపై అజమాయిషీ చేస్తూ నడిపించి, ముఖాముఖిగా మోషేతో మాట్లాడిన దేవుడే గ్రహింపు ఆత్మలో అభిషేకించారు. జ్ఞానవివేకాలు జతగా ఉంచారు. మందసము గూర్చి గ్రహింపు కలిగియున్నాడు. దానియేలు దేవుని దర్శనాలు గ్రహించువాడుగా గొప్ప ఆత్మాభిషేకం కలిగియుండెను. 3 వారాలు ఉపవాసంతో కనిపెట్టాడు. హృదయ పూర్వకముగా వివేకమును అభ్యసించిన యెడల, తెలివికై మొర్రపెట్టి



వివేచనకై మనవి చేసినయెడల దేవుని పట్ల భయభక్తులు గలిగి యుండుటే ఎట్టిదో గ్రహించగలవు. దానియేలుకు దేవుని నుండి వాక్కు అందింది. అయితే అక్కడి అక్కడితో ఆతను ఆగిపోలేదు. ఎదురయ్యే యొర్దానులను, యెరికోలను, ఎర్రసముద్రాలను దాటాలి. దానిని వివేకముతో క్రియ చేయాలి. దేవుని వాక్కును దానియేలు పొందాడు. దూత గొప్ప దర్శనము లభించింది.

దానియేలును తాకి నిలువబెట్టిన అనుభవంతో మాటలు విన్నాడు. “దానియేలూ నీవు బహు ప్రియుడవు భయపడకు” (దానియేలు 10:10-14). మిఖాయేలు సహాయపడినట్లు, ధైర్యం తెచ్చుకో, నీకు శుభమగునని తెలిపాడు. ఎంతగొప్ప ధన్యత! మిల్లరుగారికి ఇట్టి దర్శనాలు ఎన్నో పొందాడు. దూతలు సందేశాలు అభయవాక్కులు, చేయుటకు ప్రసంగము అంశాల వివరణ ఇవన్నీ వివేకముతో గ్రహించిన ఆత్మ ద్వారా పొందాడు.

జ్ఞాన శౌర్యములు ఆయన యొద్ద నున్నవి ఆలోచనయు వివేచన ఆయనకు గలవు. ఈ వివేచన అనే ఆత్మీయనదీ ప్రవాహము చిన్న పిల్లకాలువ వంటిది (యోబు 12:13). నీ స్వబుద్ధిని వివేకాన్ని ఆధారం చేసికోవద్దు జ్ఞానినని తలంచకు పూర్ణ హృదయంతో దేవుని నమ్మాలి (సామెతలు 3:5-6). జ్ఞాన వివేకములు కలసి బోధించే ఆత్మను ప్రజ్ఞను ఇస్తాయని గుర్తుంచుకావాలి (నిర్గమ 35:34). పైనుండి ఆత్మ కుమ్మరింపబడుటయు, ఆ ఆత్మ వివేకముగల ఆత్మ గొప్ప ఫలితాలనిస్తుంది (యెషయా 32:15).

## మిల్లరు స్వీయానుభవం :

కొన్ని సంవత్సరాల క్రితము ఒక ప్రసంగీకుడు ప్రసంగిస్తుండగా చాలా గర్వముగా బిగ్గరగా అరిచినట్లు భావించాడు. అపుడు వెంటనే మిల్లరును

ప్రశ్నించాడు. "అది నీవు గర్వముగా భావిస్తున్నావా?" కాదు, అది నిబ్బరము నిశ్చయత ధైర్యము." దేవుడు మన పనులలో ఆలోచనలలో నిబ్బరం, ధైర్యము కోరుచున్నాడు. దేవుని మన పక్షమున ఉన్నచో విరోధి ఎవడు? గ్రుడ్డిగా జీవితాన్ని ఎదుర్కొనరాదు. వివేకము కలిగినపుడు భయం పోతుంది. క్రీస్తు 12 సంవత్సరాల వయస్సు గలవాడైనపుడు జ్ఞాన వివేకములు కలిగి పరిసయ్యులను, శాస్త్రులను ఎదుర్కోగలిగాడు. వారు అమితాశ్చర్యంతో నోరు తెరిచారు.

జ్ఞానము, వివేచన కలిగిన నరుడు ధన్యుడు (సామెతలు 3:13). ఆ ఆత్మాభిషేకం కలిగి ధన్యుడవుకమ్ము. దేవుడు వివేచనా వరాన్ని ఆత్మీయవరంగా మనకు అందించుటలో "డ్యానమిస్" బలము. "అప్పుడు ఆయన దీపము తలకుపైగా ప్రకాశించెను. ఆయన తేజము వలన చీకటిలో తిరుగులాడుచుంటిని" (యోబు29:3). ఈ పరిస్థితుల్లో దేవుని బిడ్డలు వెలుగుగా నిలవాలన్న వివేకాత్మ కలిగి ఉండాలి. "జ్ఞానం వికేము భద్రము చేసికొనుము" తొలగిపోనీయరాదు (సామెతలు 3:21-22).

"క్రీస్తు పునరుత్థానం తర్వాత ఎమ్మాయి గ్రామంలో శిష్యులతో మాట్లాడగా వారు లేఖనములు గ్రహించునట్లుగా మారి మనస్సులు తెరిచాడు, వివేకమిచ్చాడు (లూకా 24:25). నీ ఉపదేశమార్గమును నాకు బోధించుము నీ ఆశ్చర్యకార్యము లను ధ్యానించెదను (కీర్తనలు 119:27). అవగాహన వివేకము విశ్వాసికి అవసరము. "వివేకములేని జనము నిర్మూలమగును, వివేక వరము వలన క్రీస్తు రాజ్యము గూర్చి గ్రహింపు పొందగలము (హోషేయా 4:14).

పరిశుద్ధాత్ముడే సర్వసత్యమును బోధించగల సమర్థుడని గ్రహిస్తాడు (యోహాను 14:26). వివేకము గూర్చిన బైబిలు వివరణ, 1 యోహాను 5:20 – "మనము సత్యవంతుడైనవానిని ఆయన మహాత్మ్యమును తెలుసుకొనుట, వివేకాత్మ కలిగి



యుండుట నేను ఎంతగా పోరాడుచున్నానో తెలిసికొనగోరుచున్నానని పౌలు తెలిపాడు. అన్ని విషయములలో ప్రభువు మీకు వివేకము అనుగ్రహించును (2 తిమోతి 2:7).

### ప్రార్థన:

"ప్రభువా వివేకాత్మలను మా అందరిలో సమృద్ధిగా నింపండి. అది నదివలే ప్రవహింపనీయండి. నీ హృదయంలో ఏ తలంపులున్నాయో అది సూటిగా ప్రవాహంవలె మాకు తెలియజేయండి. జ్ఞానావగాహములు రెండు మాలో నిలిపి చురుగ్గా పనిచేయు ధన్యతనీయండి. మీకు అసాధ్యమైనది ఏమీలేదు. ఈ క్షణంలో నీ పరిశుద్ధాత్మ ప్రవాహంలో పూర్తిగా మునిగిపోవు అనుభవాన్ని ఇవ్వమని ప్రార్థిస్తున్నాను.... ఆమెన్

## 3. ఏడాత్మలలో ఆలోచనాత్మ

ఆలోచనాత్మ ప్రతి వ్యక్తికి గమ్యాన్ని చేర్చు తాళము చెవిగా ఉంటుంది. అది పరలోకంతో దైవాలోచనలతో ఆరంభము కాగలదు. ఈ విజ్ఞానము వ్యక్తిగత జీవితాన్ని కుటుంబాన్ని సేవా జీవితాన్ని ప్రభావితం చేస్తుంది. "మానవ హృదయానికి గోచరముకానిరీతిగా దేవుని ప్రేమను గూర్చి ఈ ఆత్మ అవగాహన కలిగిస్తుంది (1 కొరింథి 2:9-10). మనము వేసే ప్రతి అడుగు జాగ్రత్తగా వేస్తున్నామనే నమ్మకాన్ని కలిగిస్తుంది.

దేవుడు తెలిపినదేమనగా "నీ మార్గాలు నామార్గలవంటివి కావు" (యెషయా 55:8,9). సరియైన ఆలోచన లేనిచో ప్రజలు పడిపోతారు. ఈ దైవాలోచనల ఫలితంగా దేవుని మార్గాలు మన పట్ల దేవుని ఉన్నత ప్రత్యేక సంకల్పం అదియే. దేవుడే మనలో తీవ్రమైన తపనను రేకెత్తించి, అది సంమృద్ధిగా నిలుచు అధిక ఆత్మాభిషేక ప్రభావము. ఈ ఆత్మానుభవం యోబు భక్తుని తాకింది. అతని

గుడారాన్ని తాకి నదివంటి అభిషేకాన్నిచ్చింది.

"నేను పెట్టిన అడుగల్లా నేతిలో బండనుండి నా నిమిత్తము పదు నూనె ప్రవాహముగా పారెను (యోబు 29:2-6). గూడారమనగా దేవుని సన్నిది. దేవుడు తనకు భయపడువారిపట్ల ఆయన చేసిన నిబంధన స్థిరపర్చగల సమర్థుడు (కీర్తన 25:14). క్రీస్తు మనలని స్నేహితుడని పలుకరించాడు. ప్రతి వివరం తెలిపి సర్వసత్యంలోకి నడిపిస్తాడు. క్రీమ్, నెయ్యి, లేదా మీగడ క్రీస్తును గూర్చిన వాక్య సమృద్ధిని సూచిస్తుంది. నదివంటి ఆత్మ ప్రవాహము ఆ దారిలో పోవు వారికి దానిలో జారిపోవు అద్భుత అనుభవాన్నిస్తుంది. ప్రార్థనద్వారా గొప్ప దీవెనల గూర్చి గ్రహింపు పొందగలరు. భవిష్యత్తులో జరుగబోవు అనుబవాలు గ్రహించగలరరు. ఈ అనుభవాలు మనకు సరియైన జీవితావగహాన్ని కలిగిస్తుంది. ఒక భక్తుని భావనతో ముందు తరాలు ఈ అనుభవంతో ఆత్మీయ మెళుకువలను పొందగలరు. అన్యజనులు ఆలోచనలను యెహోవా వ్యర్థము చేయును (కీర్తన 33:10).

### మిల్లరు స్వీయానుభవం:

పెన్సిన్ల్వేనియాతో మిల్లరు సభ జరిగించుచుండగా ఇద్దరు సైతాను అనుచరులు సంధించారు. ఎంతో విమర్శ చేయాలని వచ్చి క్రీస్తు సందేశానికి లోబడి క్రీస్తు అందించే నూనె అభిషేకంలో తేలియాడారు. వారు నమ్మలేకపోయారు. వారు అరుస్తూ "మాకు యేసు కావాలి" అన్నారు. క్రొత్త జన్మను పొందిన వీరిని బట్టి మిల్లరు ఆనందించారు. ఆత్మానుభంగలవారి ఉనికి సులభంగా గుర్తించ గలము. భూత వైద్యం, సోది చెప్పుట, చేతబడి శక్తులపై విజయం కావలెననగా క్రీస్తు సంపూర్ణ అభిషేకం కావాలి.

మిల్లరు హూస్టన్, టెక్సాస్లో పరిచర్యలో రాబోవు సభకై సిద్ధపడు



సమయములో ప్రభువు స్వరంతో "మిల్లర్, కాస్త ఆగు, నేను నీకొక విషయం గూర్చి చెప్పాలి" అన్నారు. ఒక స్త్రీ గూర్చి వివరించి, ఆమె వాడే మందులు గూర్చి వివరించాడు. ఈ వివరాలను బట్టి ప్రజలలో నమ్మిక విశ్వాసం బలపడి నీ సేవకు గుర్తింపు కలుగుతుంది" అన్నారు.

మిల్లరు వేదికపై నిలచి, "మారియా ఎవరండీ" అని అడిగాడు. "అమ్మా, నీకు అనారోగ్యం వల్ల పక్షవాతం వస్తుందని చాలా భయపడుచున్నావు ఔనా?" అని అడిగారు. ఆమె వెంటనే కంటినిండా నీరు నిండగా తేరిచూచి ప్రార్థన అందుకొన్న తక్షణమే స్వస్థత పొందింది. తన కాలు కదుప కలిగింది. దేవుని ఆలోచనా వరం వల్ల అనేకులు ఆ స్థలంలో స్వస్థతలు పొంది ప్రభువును ఘనపర్చి, స్తుతించారు. కొన్నిసార్లు వ్యక్తులలో ఆలోచనలన్నీ బయలు పర్చేవారు. దేవుడా స్థలంలో ఉన్నట్లు అందరూ స్పష్టంగా గ్రహించేవారు.

"మీ తలంపులకంటె నా తలంపులంత ఎత్తుగా ఉన్నవి" (యెషయా 55:8-9). ప్రార్థనా సమయానికి ముందుగానే ప్రజలు హాజరగుట మిల్లరును ఆనందపర్చేది. ఒకసారి మిల్లరు తన భార్యతో ప్రయాణిస్తూ కాఫీ త్రాగాలని కారు కిటికీ గుండా వ్యక్తితో సంప్రదిస్తుండగా, ఆ క్షణంలో ప్రభువు స్వరం పలికింది. కాఫీ అందించే వ్యక్తి కుమార్తె గూర్చి వివరాలు దేవుడు బయలుపర్చాడు. దేవుడు చెప్పిన వివరాలన్నీ కాఫీ ఇచ్చిన వ్యక్తికి మిల్లరు తెలియజేసాడు. కొన్ని రోజుల తర్వాత అదే కాఫీ హోటలకు వెళ్ళారు. అతనిని సంప్రదించాడు. అది దేవుని చిత్తం. దేవునికి మన పట్ల ఉన్న తలంపులు బహు విస్తారాలు, ఇసక రేణువులవలె అనంతము. మంచి పనులు చేయుటకై మనలని నిర్దేశించాడు.

"యెహోవా ఆలోచన సదాకాలము నిలుచును ఆయన సంకల్పము సదాకాలముండును" (కీర్తన 33:11). దేవుడు దావీదు వంటి భక్తులకు తన

సంకల్పము ఆలోచనలు ఎన్నో తెలిపాడు. "నీ ఆలోచన చేత నన్ను నడిపించెదవు తర్వాత మహిమలో చేర్చుకొందువు" (కీర్తన 73:24). ఆయన మాట మీద ఆశపెట్టుకుందును. కావలివారు ఉదయాన్ని ఎదుర్కొనుటకు ఆశించునట్లు నీ కొరకు కనిపెట్టానన్నాడు. ప్రతి దినం ఆయన వాక్యంపై ఆశపెట్టుకొని దేవుని సన్నిధిలో గడపాలి. గత దినానగల మన్నాకాదు తాజా మన్నా అనే వాక్యంతోపోషింపబడాలి. మన్నా యివ్వడం మానలేదు. మన్నావలె ఆలోచనాత్మ తాజాగా పొందుకోవాలి (నెహెమ్యా 9:20.

## ఆలోచనాత్మలో నడచుట

దేవుని ఉద్దేశాలు సంకల్పాలు మార్పులేనివి. తగిన కాలములో వాటిని నెరవేర్చుకోవలెననగా తెలివిగా వినాలి, గ్రహించాలి. "నీవు ముందుకు జ్ఞానివగుటకై ఆలోచన విని, ఉపదేశము అంగీకరించుము" (సామెత 19:20). క్రీస్తు తన శిష్యులకు తన సందేశాలని అనుసరించవలసిన విధానాలు, చేయవలసిన గొప్ప కార్యాలు, చేయు సమర్థతకై తగిన తర్ఫీదునిచ్చి ఉపదేశాలు సంసిద్ధపరిచి, తననుండి ఆ గొప్ప అనుభవాలన్నీ నేర్పుతో నేర్పించారు.

క్రీస్తు శిష్యులు దేవుని చిత్తము మానవుని రక్షణ పట్ల ఎట్లుంటుందో ఆదైవిక ప్రణాళిక సారాంశాన్ని గూర్చి అడిగారు. ఆ ప్రకారమే వారు కోరినట్లు ఆ దైవిక ఆలోచన అనే ఆత్మను నదీ ప్రవహం వలె అనుభవించారు. క్రీస్తు మాట విని చేపలని పట్టి పొందారు (అపొ.కా. 2:3).

తెలివిగల, ప్రతిభగల క్రీస్తు అనె గురువు వద్ద ప్రధాన శిల్పిగా ఉన్న క్రీస్తు ఆధీనంలో పరిశుద్ధాత్మ అనునుభవాన్ని పొందాలి. పౌలు పెద్దలలో మాట్లాడినపుడు ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త నుండి నేను వివేకాన్ని జ్ఞానం పొందానని సాక్ష్యమిచ్చాడు (యెషయా 9:6). అద్భుతాలు చూస్తూ క్రీస్తునుగూర్చి ఆలోచనగూర్చి అనుభవాలని



శిష్యులంతా పొందారు.

## ఏడు ఆత్మలలో 'బలం' అనే ఆత్మ

ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు. ఆ దేవునిలో గల బలం అనే ఆత్మ ప్రత్యేకత గలది దేవుని చిత్తంలో పరలోకం బయలుపర్చు ఈ ఆత్మ ఆలోచన బలము కలసిన ద్వంద్వ పదాలు. పౌలు ఈ అనుభవం కలిగినవాడే నన్ను బలపర్చు వానియందే సమస్థము చేయగలనన్నాడు (ఫిలిప్పీ 4:13). కలవరాల్లో అటుఇటు కొట్టుకొనిపోవు వేళల్లో చలించక నిలిపేది బలము అనే ఆత్మ. బలం అనే ఆత్మానుభవంగల మరొక వ్యక్తి కాలేబు, యెహోషువాలు (సంఖ్య 73:30). "దీనిని జయించుటకు మన శక్తి చాలును" ధైర్యంగా తెలిపారు. చాలామంది గొల్యాతు వంటి సమస్యలకు భయపడుట సహజము.

పౌలు ఆత్మీయ శక్తికై ప్రార్థన చేసాడు. పౌలు దేవుని ప్రేమ సంపూర్ణతను పూర్తిగా గ్రహించడానికి పొడవు వెడల్పు లోతు గ్రహించాలని ఆశించాడు (ఎఫెసి 3:16). అతడు తన శక్తినిబట్టి ఊహించశక్యము గాని రీతిగా ఆయన బలాన్ని ప్రత్యక్షపర్చుకోగల శక్తిమంతుడని పౌలు పూర్తిగా గ్రహించాడు. దేవుని బలాన్ని ఆపాదించుకొనుట అత్యంత ఆహ్లాదాన్ని కలిగించే విశ్వాస యాత్ర. అందుకే దేవుని మహిమ దాని ఐశ్వర్యము, సంపద, దాని బలాన్ని ప్రతి వ్యక్తి గ్రహించాలి. సమృద్ధిగా పొందుట అనగా అవిరామంగా అభిషేక ప్రవాహములో నిలిచి యుండుట. అది గ్రహించుట అవసరము. క్రాటోస్ శక్తి అనగా బలప్రభావము వలన దేవుని ఆత్మను అంతరంగకంగా నిలుపుకొని బలపర్చుకొనుట. ఆ బలపర్చే శక్తి క్రాటోస్ నుండి లభిస్తుంది.

ఆ శక్తి శోధనలను జయించు శక్తి ఇస్తుంది. ఈ ప్రత్యేక బలము అనే వరము ఎందుకు? హింసలు తట్టుకొనుటకు, శోధనలు సహించుటకు,

ప్రయోగించాలి. అది కాపాడుకోవాలి దేవుని కార్యాలు సమర్థవంతంగా చేయుటకు. పౌలు ఈ బలము గూర్చి గ్రహించినవాడై ప్రభువు యొక్క మహాశక్తిని బట్టి బలవంతులై యుండుడి (ఎఫెసి 6:10).

కావున మేము అధైర్యపడము. మా బాహ్యపురుషుడు కృషించుచున్నను ఆంతర్య పురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు (2 కొరింథీ 4:16). క్రీస్తును చంపాలని ప్రయత్నించగా తప్పించుకున్నారు. శిష్యులు క్రీస్తును వెంబడించి రక్షింపబడ్డారు. బలమైనశక్తితో శోధనలు జయించాడు. పౌలు జీవితంలో బలమైన అభిషేకమున్నందున అతని సందేశాలు ఎంతో జ్ఞానయుక్తంగా భావగర్భితంగా నిలిచాయి (అపో. 19:20). ఈ ఆత్మీయాభిషేకము ప్రతి విశ్వాసికి ప్రవహించాలి. పౌలువలె గొప్ప సాక్షులుగా నిలవాలి. క్రీస్తును పోలినవారు కావాలి.

గ్రీకు భాషలలో 4 మాటలకు ఒక మాట బలము, శక్తి అని వాడారు. దునామిస్ అనే అర్థమిచ్చు మాట బలానికి మరొక అర్థము. క్రాటోస్ మాటకు తేడా ఉందా? క్రాటోస్ అనగా దేవుని శక్తి మన హృదయంలో పాలించేది. డ్యూనమిస్ అనగా దేవుని శక్తి మనపై కుమ్మరించబడేది.

ఈ శక్తి చేతనే దేవుని అనుచరులంతా గొప్ప కార్యాలు చేయగల్గారు. డ్యునామిమ్ శక్తి ద్వారా ఆలోచన అనే ఆత్మ నదివలె అద్భుతంగా ప్రవహిస్తుంది అనేది సత్యము. "మీరు సంపూర్ణ జ్ఞానము ఆత్మ సంబంధమైన వివేకముగల వారును ఆయన చిత్తమును పూర్తిగా గ్రహించిన వారునై సత్కార్యములలో సఫలు లగుచు జ్ఞానమందు అభివృద్ధి పొందాలి (కొలస్సీ 1:11).

క్రాటోస్ ద్వారా ఆంతర్యపరుషుడు బలపడాలి, శక్తి పొందాలి. డ్యునామిస్ శక్తిద్వారా బాహ్య పురుషుడు నూతన శక్తి పొంది గొప్ప కార్యాలు బలమైన కార్యాలు తలపెట్టి చేయాలి. నమ్మకంగా క్రీస్తుపై ఆధారపడి ఈ శక్తిని ఆశ్రయించి



నపుడు మరింత అధిక శక్తిని పొందుటకు సమర్థులమగుదుము. దేవుని కృపలో బలవంతువు కమ్ము (2 తిమోతి 2:1). మన రక్షణ కృపచేత కలిగిందని నమ్మాలి. విశ్వాసులు నీతిమంతులు వృద్ధాప్యమందు తమల వృక్షము వలె మొవ్వ వేస్తారు. ఫలాలతో అభివృద్ధి కలిగియుంటారు. ప్రతి స్థలమందు జ్ఞానము గూర్చిన సువార్తను కనపరచుచూ విజయోత్సాహంలో ఊరేగించు దేవునికి స్తోత్రము (2 కొరింథీ 2:14).

బైబిలు గ్రంథంలో అనేక సంఘటనలు దర్శనాలు సందేశాలు సంపుటిగా ఉంది. దేవుని చిత్తంలో జరిగిన సంఘటనలు బైబిలు గ్రంథాన్ని నమ్మి అనుసరిస్తూ సాగుట విశ్వాసయాత్ర. యెషయా భక్తుని మాటగా సమస్త జనముల కన్నుల యెదుట యెహోవా తన పరిశుద్ధ బాహువుకు బయలుపరచియున్నాడు. యెహోవా బాహుబలంలో శక్తి ఉంది. ఆ అవధులు లేని శక్తి సంపద అనుదినం నదివలె ప్రవహించి సమృద్ధిగా విశ్వాసి జీవితంలో నిలిచి జయజీవితమవ్వాలి.

"మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారము చేసికొనక దేవుని శక్తిని ఆధారము చేసికొనవలెను" (1 కొరింథీ 2:4). పరిశుద్ధాత్మయు దేవుని శక్తిని పౌలు కనపరుస్తూ జ్ఞానయుక్తమైన తీయని మాటలు కాక దేవుని శక్తితో నింపబడిన విలువైన రుచిగల మాటలని ఉపయోగించాడు. ఇదెట్లు సాధ్యము? నా ఆత్మచే సాధ్యమని దేవుని మాట ప్రవక్త తెలిపాడు (జెకర్యా 4:6).

శక్తిచే కాదు, బలముచే కాదు నా ఆత్మ ద్వారా చేతునని యెహోవా సెలవిచ్చెను. దేవుని అభిషేకముకన్నా బలముకన్నా వీటికి మూలమైన ఆత్మ ద్వారా జరుగుతాయి. ఆ బలము శక్తి ప్రభావాలు ప్రతి జీవితంలో దేవుని చిత్తానుసారంగా నెరవేరతాయి.

ఆయన రాజ్య మహోన్నత ప్రభావమును ఆయన బలమును నరులకు

తెలియజేయుటకై నీ భక్తులు చెప్పుకుంటారు (కీర్తనలు 145:11). నదివలె ఆ బలము నీలో ప్రవహించాలి. ఆ బలమునుబట్టి ఆకార్యాలన్నీ దేవుని నుండి బహిర్గతం కావాలి. ఈ బలము అనే అద్భుత ఆత్మీయశక్తిని పొందిన విశ్వాసి దైవరాజ్యాన్ని గూర్చిన సత్యాలు సాక్షమిచ్చుట తప్పదు. ఆ రాజ్యము భూమి మీద వచ్చుగాక. ఆ దేవుని బల ప్రభావాలు బలమైన దేవుని కార్యాలు చేయుటకు ప్రేరేపించబడతారు. బలముతో గొప్పకార్యాలు తలపెట్టుదురు, చేయుదురు (దానియేలు 11:32). ఆ క్రీస్తును నీవు ఎరుగుదువా? ఆ బలము, శక్తి నీకున్నదా? అది కావాలన్న తపన ఉందా?

## జ్ఞానాత్మ తెలివిని పుట్టిస్తుంది

దేవుని సర్వశక్తి సంపదను గ్రహించు సామర్థ్యము నివ్వగలిగింది. తెలివిగల ఆత్మ దానియేలు తెలివి అనే ఆత్మాభిషేకాన్ని పొందాడు. దేవుని నెరుగువారు మహిమనుండి మహిమకు కొనిపోబడుదురు. పేతురు గ్రహించిన తెలివి అనే ఆత్మతో తండ్రియైన దేవుని భవిష్యత్ జ్ఞానమునుబట్టి ఆత్మవలన పరిశుద్ధత పొందినవారై విధేయులగుటకు ఏర్పరచబడిన వారిని సంబోధించాడు. వాక్యాన్ని ఒప్పుకోవడం తప్పు కాదు గాని అది మన హృదయంలో ఉదయించే కాంతి నక్షత్రం కావాలి. వేకువ చుక్కగా నిలవాలి. దేవుని జ్ఞానాన్ని వెదకుట ఆశించాలి. ఆ దేవుడే బలపర్చుటకు సమస్తము సమర్థత గలవాడై బలపరుస్తాడు. దేవునియందు భయభక్తులు కలిగి యుండుట తెలివికి ఆధారము. చార్లెస్ ఫిన్ని ఈ భయము భక్తి ఈ వరాల నింపుదలతో అనేకులను క్రీస్తు వైపునకు ఆకర్షించాడు.

ఒకరోజు మిల్లరు వేదికపై ఆరాధిస్తూ, "భూత వర్తమాన కాలములో బవిష్యత్తులో ఉండు సర్వాధికారియగు దేవుడునకు ప్రభువు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు పరిశుద్ధుడు అని మానక రాత్రింబగళ్ళు చెప్పుచుండిరి" (ప్రకటన



4:8). ఈ వాక్యాన్ని మిల్లరు గారు చదువుట ఆరంభించారు. గొప్ప ఆత్మీయ నదీ ప్రవాహం గేట్లు అన కట్టలు తెంచుకొని ఉదృత రీతిగా ప్రవహించగా ఆగాలి. అంతటా కరెంటు ప్రవహించిందా! అనిపించింది. అంతలో వింత శబ్దం వినిపించింది. కలూప్, కలూప్ జనమంతా ఆత్మాభిషేకంతో పరవశులై క్రిందపడిపోసాగారు. చివరిగా కీబోర్డు పైనున్న మిల్లరు స్నేహితుడు డెన్నిస్ కూడా క్రింద పడ్డాడు. మిల్లరు ఒక్కడే నిలబడుట గమనించుకొని వెంటనే మోకరించాడు. గొప్ప ఉజ్జీవము దేవుని ప్రసన్నత తెలివిగల ఆత్మ ఆవరించిందని మిల్లరు గ్రహించాడు.

ఒక బుధవారం మిల్లరు యవనస్తుల మీటింగులో అపొస్తలుల కార్యాలు 2 అధ్యాయం చదివాడు. "ప్రభువా బలమైన రీతిగా గాలి వీచునట్లు ఆత్మను పంపండి. ప్రతి నాలుక ప్రతి వ్యక్తిని తాకండి. ఈ ప్రాంతాన్ని ప్రజలని ఆత్మాభిషేకంతో నింపండి. ఆ మీటింగులో మిల్లరు కొడుకు స్నేహితులున్నారు. మిల్లరు ఏమి చెప్పగలరో, ఏం చేస్తారో చూడాలని వచ్చారు. ఆ రోజు 7వ తరగతి చదువు పిల్లలున్నారు. ఆ క్షణంలో ఒక చిన్న బాబు మిల్లరును సమీపించి అతని తల మిల్లరు భుజాన్ని తాకనా అంకుల్! అంకుల్ నీకున్న శక్తి, అదే శక్తి నాకు కావాలి. నీవు తెలిసికోగలిగిన అనుభవాలన్నీ నాకు కావాలి. ఇద్దరూ నేలపై ఒరిగారు. ఏడ్చుట ఆరంభించారు. 33 పిల్లలు ముందు నిలిచారు. ప్రభువు అద్భుతంగా ముఖాముఖిగా ప్రదర్శించారు. పవిత్ర దైవసన్నిధి తాకింది. మారుమనస్సుకై ప్రార్థించారు. దేవుని జ్ఞానమున్న స్థమలో దేవుని భయముంటుంది. దేవుని భయంలో ఫలితముంది. అట్టి భక్తి దేవుని పట్ల గౌరవాన్ని ప్రేమను నమ్మకాన్ని ఆరాధనా భావాలని కలిగిస్తుంది. అట్టి పరిశుద్ధత న్యాయం, శక్తి సంపద నిబ్బరాన్ని నిశ్చయతనిస్తుంది.

## న్యూమెక్సికోలో మిల్లరు

మిల్లరు ఉజ్జీవాన్ని అందుకున్న రెండవ నెలలో వాల్‌జౌన్‌లో మీటింగులు జరిపారు. ఉపవాస ప్రార్థనలో సిద్ధపడుట మిల్లరు క్రమ జీవితమైయున్నది. ఎన్నో అద్భుతాలు సూచక క్రియలు ప్రభువు సన్నిధిలో జరుగుట చాలామంది చూడకలిగి స్తుతించారు. చివరి మీటింగు సమయంలో ప్రభువు దర్శించారు. "ఇదిగో చూము మిల్లర్, "అని పిలిచాడు. ప్రభూ చూడలేనండి, అని భయపడ్డాడు. మరలా చూడు అని వినిపించింది. మిల్లరుకు పరలోక దర్శనాలని యోహాను పొందిన పరవశం కలిగింది (ప్రకటన 1:12-17). దేవుని స్వరం విస్తార జలధ్వని వలె వినిపించింది. కీత్‌మిల్లర్, కీక్,కీత్ అంటూ ప్రతిధ్వనిగా లోతుగా పిలిచినట్లు భూమ్.....భూమ్....అన్నట్లుంది.

"దేవునికి భయపడువారల్లారా, అందరూ కొద్దివారు గొప్పవారు స్తుతించండి" (ప్రకటన 19:5). దేవుని బలప్రభావాన్ని స్పష్టంగా అనుభవించాడు. తన భార్య జానెట్‌తో దైవదర్శనం గూర్చి వివరించి తెలిపాడు. ఘనతకు ముందు వినయముండును దేవుని యందు భయభక్తులు జ్ఞానమునకు మూలము.

## వ్యాపారంలో జ్ఞానాత్మతో నిండిని తెలివి

మిల్లరు గతంలో వ్యాపారము చేసిన రోజులలో అతనికి అవసరమగు మెళకువలన్నీ దేవుని ద్వారా పొందేవాడు. ఎన్నో గొప్ప అద్భుత సహాయం పొందిన రీతిని చూస్తూ సహ పనివారు ఆశ్చర్యపడేవారు. అది జ్ఞానాత్మాభిషేకంగా గుర్తించాడు. ఒకసారి "మిల్లర్, నీకు పెద్దగా చదువులేదు, ట్రయినింగులేదు, ఇది అసాధారణ ప్రజ్ఞ. దేవుడే నీకిచ్చినట్లు గ్రహిస్తున్నామని" తోటి పనివారి ప్రశంసలు విని దేవునికి కృతజ్ఞత తెల్పేవాడు. మిల్లరు క్రొత్త వస్తువులను తయారు చేయుటకు దేవుడే కలలో మెళకువలన్నీ తెల్పేవాడు. అదే పని అధికారులకు 2



సంవత్సరాలు పట్టింది.

అమెరికా దేశమంతా దేవుడిచ్చిన డిజైను ప్రకారం తయారుచేయగా 500 డాలర్లు యంత్రం 3000 డాలర్ల వరకు ధర పలికింది. చాలా ధనాన్ని సంపాదించి సమాజంలో పలుకుబడిని పొందాడు. ఇది దేవుడిచ్చిన బహుమతిగా తలంచి ఆ సొమ్ము సేవార్థము వాడాలని ఆశించాడు. "మీకు భాగ్యము సంపాదించుటకు సామర్థ్యము కలుగజేయువాడు ఆయనే" (ద్వితీ 8:18).

## మన గురి క్రీస్తే కావాలి

మిల్లరు ఆత్మీయ జీవితంలో గుర్తించదగిన మూడు లక్షణాలు ప్రతి విశ్వాసికి అత్యవసరము.

- క్రీస్తుతో అన్యోన్య సహవాసము
- క్రీస్తుకు ప్రథమస్థానమిచ్చుట
- క్రీస్తుతో మంచి స్నేహితునిగా మెలగాలి

1 కొరింథీ 1:9 – "క్రీస్తు సహవాసానికి మలని పిలిచినవాడు నమ్మదగినవాడు

సామెతలు 21:21 – నీతిని కృపను అనుసరించువాడు జీవమును, నీతి, ఘనత పొందును.

యోహాను 15:4-15 – క్రీస్తులో నిలచి ఫలించాలి క్రీస్తులో కలసి జీవిస్తూ ఆయన ప్రణాళికలకు సమయాలకు, ప్రాధాన్యతలకు విధేయత చూపాలి.

మనము దేవుని స్వారూప్యములోనికి రూపాంతరమ చెందాలి. ఆయన స్వభావము, పరిశుద్ధత ప్రేమకు అంకితమవ్వాలి. అపుడే క్రీస్తు అందించు, శాంతి, ఆనందము ఓర్పు పట్టుదల, దయ, మంచితనము సాత్వీకం నమ్మకత్వము

విశ్వాసము ఆత్మ విశ్వాసము లభిస్తాయి. ఫిలిప్పీ పౌలు క్రీస్తు ప్రేమకొరకు ఆయన పునరుద్ధాన శక్తి తెలుసుకొనుటకై సమస్తాన్ని చెత్తగా ఎంచుకున్నాడు. క్రీస్తుతో అతి సన్నిహిత సహవాసం మనలో కార్యాభివృద్ధి కలిగిస్తుంది (ఫిలిప్పి 2:13). ఆయన సంపూర్ణ చిత్తంలో ఇమిడిపోయినపుడే సంతోషానందాలు లభిస్తాయి. ఆయన సన్నిధి వెదకుట, సహాయం కొరకు అర్థించాలి. దేవుడు మనలని ప్రత్యేక ఉద్దేశములకై పిలిచినపుడు మనకు ఆయన సన్నిధి ఆత్మీయ శక్తిని ప్రసాదిస్తారు (అపో.కా. 13:2).

బర్నబాస్‌ను పౌలును ప్రత్యేక పిలుపుకై ప్రత్యేకించుట క్రీస్తు స్పష్టంగా తెలిపారు. 'పిలుచుట' అను మాటకు గ్రీకు భాషలో తన కొరకై ప్రత్యేకంగా కోరుకొనుట. మోషేను పిలిచినపుడు అబ్రహామును పిలిచినపుడు, గిద్యోనును పిలిచి సమయోచిత సలహాలనందించిన దేవుడు సమర్థుడు. మన గుండెల్లో తగిన క్రీస్తు అందించే ప్రేమజ్వాల ఎముకలలో మంటరేకెత్తించి వేరుపారిన స్థిరమైన సువార్త సేవకు ఆహ్వానం పలుకుతుంది. ఈ తెలివి పుట్టించు ఆత్మ దేవుని నుండి లభ్యమై దానిని నిధులను వెలికితీస్తుంది. అది సమృద్ధిగా చేరి సర్వజ్ఞానవంతులుగా తీర్చిదిద్దుతుంది. ఇతరులు తెలివిగల ఆత్మను సులభముగా గుర్తించగలరు. ఈ ఆత్మాభిషేకాన్ని పొందిన వారిని గుర్తించగా ఆ ఆత్మకు కర్తయైన దేవుని గుర్తించి కొనియాడి మహిమపర్చగలరు. ఈ ఆత్మ కృపను, శాంతిని అభివృద్ధి చేస్తుంది. ఇట్టి తెలివికై ప్రార్థించి వెదకి పొందుకోవాలని మిల్లరు ప్రార్థన "ప్రభువా, పరిశుద్ధాత్మ దేవా, తెలివిగల నదీ ప్రవాహమువంటి ఆత్మను పంపండి. గతంలో లేని అనుబవంలోకి ఈ ఆత్మ మమ్ములను తాకునట్లు అనుగ్రహాన్నివ్వండి. నీ స్వభావంలో పాలివారమగుటకు ఎంతో తపించువారిగా ఉన్నాము. హృదయాల్లో లోతైన స్థానంలో ఆత్మ దీపం వెలిగించండి. అది మాలో తృష్ణ కలిగించాలి. లోకమంతా మీ జ్ఞానాత్మ తెలివిగల ఆత్మతో నిండాలి యేసు నామములో ఆమెన్.



సముద్రము జలములతో నిండియున్నట్లు భూమి యెహోవా మహాత్మ్యమును గూర్చిన జ్ఞానముతో నిండియుండును. బిల్లీగ్రాహంగారు ఈ అద్భుత వరంవల్ల సామాన్య వ్యక్తులు సహా అందుకోగల సువార్త ద్వారా ఎన్నో వేలమందికి రక్షణ అందించారు. జోనాతాన్ ఎడ్వర్ట్‌గారు అతని ప్రసంగాల ప్రభావం వల్ల కుర్చీలలో నుండి లేచి క్రిందికి పడి ఆత్మతాకిడి పొందేవారు.

## తెలివి అనే ఆత్మ ప్రభావం

మోషే దేవుని సన్నిధి కోరేవాడు. ఆయన అనుగ్రహం కోసం తపించేవాడు (నిర్గమ13:13). క్రీస్తు కూడా తన తండ్రి పనిని నమ్మకంగా సమర్థవంతంగా పూర్తి చేసాడు. దేవుని యందే సర్వసంపదలు గుప్తములై యున్నవి (కొలస్సి 1:19). ఈ తెలివిగల ఆత్మ కృప సమాధానము విస్తరింపజేస్తుంది. వినయమనే ఫలాన్నిస్తుంది. ఐక్యత కలిగిస్తుంది. స్వచ్ఛమైన దైవజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తుంది. ప్రతి దినము పవిత్ర హృదయంతో క్రీస్తును వెంబడించు కృపనిస్తూ మహిమగల నిరీక్షణకై విశ్వాసిని నడిపిస్తుంది.

## ఏడు ఆత్మలలో దైవభయం కలిగించు ఆత్మ

దేవుని సేవించువారిలో తప్పక ఉండవలసిన పరిశుద్ధాత్మ ఏడు ప్రత్యేక ఆత్మానుభవాల్లో చివరిగా భయభక్తులు కలిగించు ఆత్మ అని గ్రహించాము (కీర్తనలు 33:8). ఆ ఆత్మ అతి ప్రాముఖ్యమైన అనుభవం. భయము వల్ల భక్తి, సాన్నిహిత్యము దానిల్ల ఆత్మల నింపుదల ఆత్మాభిషేకము కలుగుతుంది. "లోకులందరును యెహోవాయందు భయభక్తులు నిలుపవలెను (కీర్తన 33:8). దీనివలన ఆయనకు లోబడి ఆయనను సంతోషపెట్టాలనే కోరిక అధికంగా ఉంటుంది. ప్రతి విషయంలో దేవునిపై ఆధారపడు ఆత్మీయభావం కలుగుతుంది.

## అసమానమైన ఆశ్చర్యకరమగు దైవసన్నిధి

దైవసన్నిధి దేవుని యందలి భయభక్తులవల్ల ప్రాప్తిస్తుంది. ఆయన బలము ప్రభావము చూడవలెనని ఆశ తపన తప్పక కావాలి. ఆయనకు భయపడు వారిమీద ఆయన కనికరము తరతరములవరకుండును. యేసు తల్లి మరియ గర్భవతిగా ఉండుటకు ముందు దూత సందేశానంతరము పాడిన స్తుతిగీతికలో దీనులకు ఆయనకు భయపడువారికి దయ సమృద్ధిగా లభిస్తుందని తెలిపింది. ఈ గొప్ప వాగ్దానములను పొందుకున్న విశ్వాసులమైన మగకు దేవుని భయంవల్ల పరిశుద్ధత కాపాడుకొనుచు, శరీరమునకు ఆత్మకు కలిగిన కల్మషమునుండి మనలను మనము పవిత్రులుగా చేసికొనబద్ధులమై యున్నాము (2 కొరింథీ 7:1). ఈ దైవానుభవము మనలను ప్రతి పాపం నుండి శుద్ధీకరిస్తుంది.

పౌలు తన సన్నిహితులకు హెచ్చరిక చేస్తూ భయముతో వణుకుతో ఈ రక్షణను కొనసాగించండి. ఒకరితో నొకరు కొనసాగించండి. ఒకనితో నొకరు లోబడి బ్రతకండి అని తెలిపాడు (ఫిలిప్పీ 2:12). తగ్గింపులో క్రీస్తు యేసుకు కలిగిన ఈ మనస్సు అనగా సాత్వీకమైన మనస్సు ధరించాలి. మీరు పరదేశులై యున్నంతకాలము మీరు భయముతో గడుపుడి. దైవ భయము, ప్రేమ, నమ్మకము కృతజ్ఞత, గౌరవము, ఆరాధన ఇవన్నీ భయంలో మిళితములై యుంటాయి. దీనినిబట్టి పవిత్రత, న్యాయము, శక్తి, ఆధిపత్యము దేవుని ధ్యానంలో కల్గుతాయి. అంతేకాదు దేవుని ప్రేమ, మంచితనము, క్షమ మన హృదయాలలో ఆరాధన భావాన్ని పెంపొందించగలవు.

దావీదు జీవితమంతా దేవుని గొప్పగా ప్రేమిస్తూగనపరిస్తూ గౌరవిస్తూ సకల ప్రాణులు స్తుతించాలి (కీర్తనలు 67:7). అంతేకాదు "భూదిగంత నివాసులందరూ ఆయన యందు భయభక్తులు నిలుపుదురు" (కీర్తన 67:7). చాలా నిబ్బరమైన విశ్వాసం కనపర్చాడు" దేవునికి భయపడిన భక్తులందరి సందేశాలు విలువైనవే (1 సమూయేలు 12:24). ఇదే శ్రేష్టమైన మార్గము. ఆయన మీకొరకు ఎన్ని గొప్ప కార్యములు చేసెనో అది మీరు తలంచుకొని మీరు యెహోవా యందు భయభక్తులు కలిగిన నిష్టపరులై పూర్ణహృదయముతో ఆయనను సేవించుట ఆవశ్యకము.

కీర్తనకారుని భావాలు ఎన్నదగినవి. "జనులు నీయందు భయభక్తులు నిలుపునట్లు నీయొద్ద క్షమాపణ దొరుకును" (కీర్తనలు 130:4). బైబిలులో లిఖించబడిన రీతిగా దేవుని ప్రేమ ఆరాధనపట్ల ఆహ్లాదాన్ని ఆనందాన్ని పొందుతారు. యెషయా ఈ భావాన్ని గుర్తించాడు "యెహోవా యందలి భయము అతనికి ఇంపైన సువాసనగా నుండును (యెషయా 11:3). సామెతలు దేవుని యందలి భయము జ్ఞానమునకు మూలము. ఘనతకు ముందు వినయముంటుంది. ఈ ఏడు ఆత్మల నింపుదలతో లోతైన భావాలు కలిగి దైవికంగా జీవించకలిగితే దేవుని పరిశుద్ధ నామాన్ని ఘనపర్చకలిగితే మన జీవితాలు ధన్యమగును. "కావున యూదయ గలిలయ సమరయ దేశములంతట సంఘము క్షేమాభివృద్ధి నొందుచు, సమాధానము కలిగియుండెను మరియు ప్రభువునందు భయమును, పరిశుద్ధాత్మ ఆదరణయు కలిగి నడుచుకొనుచు విస్తరించుచుండెను.

దావీదు తెలుపు భావాలు సుందరమైనవి భయభక్తులు ఉంచుడి. ఆయన యందు భయభక్తులు ఉంచువారికి ఏమియు కొదువలేదు (కీర్తనలు 34:9). ఈ మాట దావీదు సంతోష సమయంలో తెలుపలేదు గానీ, దావీదు అబీమెలెకు ఎదుట వెర్రివానివలె ప్రవర్తంచి అతని చేత తోలివేయబడిన తర్వాత రచించిన కీర్తన. దావీదు, యెషయా వ్రాసిన భావాలు హృదయాన్ని రంజింపజేసేవిగా ప్రాణమును తెప్పరిల్లచేయుట వాస్తవము. "ఎవడు దీనిపై నలిగిన

హృదయమునుగలవాడై నా మాట విని వణుకుచుండునో వానినే నేను దృష్టిస్తాను (యెషయా 66:2).

దావీదు మాటల్లో దేవునిపట్ల మమతానురాగాలు గుర్తించిన సున్నిత హృదయముందని గ్రహించి ఆ దేవుని కీర్తించగలము. "భూమి కంటే ఆకాశము ఎంత ఉన్నతముగా ఉన్నదో ఆయన యందు భయభక్తులు గలవారి యెడల ఆయన కృప అంత అధికముగా ఉన్నది." ఆయన దృష్టి ఆయనకు భయభక్తులుగల వారి పట్ల ఉన్నది. దేవునికి భయపడుడి. జ్ఞానమును కౌగలించుకొనుడి (కీర్తన 33:18).

## అభయ వాక్యాలు

దేవుని భయము, ఆయన సన్నిధి ఉనికి కేవలము సంఘంగల ప్రాంతాల్లో కాక, వీధుల్లో మార్కెట్టులలో ఏ స్థలమైన, ఏ సమయమైనా ఆత్మ నింపుదల పొందగలమని తేటగా తెలుస్తుంది. ఆత్మాభిషేకాన్ని పొందిన ప్రథమ క్రైస్తవ సంఘములవలె ధైర్యముతో క్రీస్తుకు సాక్షులుగా శ్రమలు అనుభవించారు (అపొ.కా. 2:43). దైవదర్శనము కలిగినపుడు. అనేక సందర్భాల్లో భయపడకు. భయపడరాదు క్రీస్తు విశ్వాసీ, భయపడి దిగులు పడరాదు సుమా! భయపడుట ఎందుకు? బైబిలునందన నయమగు వాగ్దానంబులు గలవు. భయపడకుడనేడి పలుకులు జయములుగా 365 కలవు ఏడాది పొడుగునా ధైర్యంగా ఉండాలి.

యెహోవా దృష్టి ఆయనయందు భయభక్తులు గలవారి మీదనూ, ఆయన కృప కొరకు కనిపెట్టుకొనువారి మీదను నిలుచుచున్నది (కీర్తనలు 33:18,19). దేవుని యందలి భయము అనే ఆత్మీయ ప్రవాహము ఏడు దీపస్థంభములలో ఏడవ పైపుగా మనలో ఆయన సన్నిధి అనే మొదటి పైపు ద్వారా పరిశుద్ధాత్మాభిషేక తైలాన్ని తాజాగా ఉంచుకొని, దీపాన్ని దేదిప్యమానంగా ప్రజ్వలింపజేయుట మన విధి.

"ఆయన యెదుట సాగిలపడుడి భూజనులారా, ఆయన సన్నిధి వణకుడి. యెహోవా దయాళుడు, ఆయన కృప నిరంతరముండును. ఆయనను స్తుతించుడి. ఇశ్రాయేలీయులకు దేవుడైన యెహోవా యుగములన్నిటను స్తోత్రము నొందునుగాక (1 దిన 16:30,34). ఈలాగున పాడగా జనులందరు ఆమెన్ అని చెప్పి యెహోవాను స్తుతించిరి.

## ఏడు ఆత్మల అనుబంధం, ఆనందం

ఎప్పుడైనా దేవుని రాజ్యం భూమి మీదకివచ్చు గాక అని ప్రార్థించుచున్నాము కాదా! దానికై నీ సహకారమేమి? రక్షణానుభవం పొందినవారమైన మనలో గొప్పకార్యాలు చేయడానికి కొందరినే దేవుడు ఎన్నుకున్నారెందుకు? మన జీవితాలని సంపూర్ణ సమర్పణ చేసికొని ఆత్మీయ ఎదుగుదలకై ప్రయాసపడుట చాలా అవసరమని గుర్తించావా? "నీ రాజ్యం వచ్చుగాక?? అని అనుటలో మన ఆత్మీయ జీవిత స్థితిగతి పరీక్షించుకోవాలి. ప్రేమ పగను జయిస్తుంది. మంచి చెడును జయిస్తుంది.

దేవుని రాజ్యవారసులంగా కాంక్షిస్తే, ప్రత్యేక శ్రద్ధతో మన గమ్యం కొరకు ప్రయాసపడాలి. ఈ ఏడు ఆత్మీయ అనుభవాలన్నీ లోతైన అనుభవాలని కలిగించగా, ఆ పరలోక రాజ్యమర్మాలను గ్రహించాలనే ఆకలిదప్పులు గలవారమై యుండాలి. పరిపూర్ణ ఆత్మాభిషేకములో తన బిడ్డలైన విశ్వాసులందరూ ఈ లోకంలో జయజీవితం జీవించాలని క్రీస్తు వాంఛ. క్రీస్తు ఈ లోకంలో జీవించినపుడు తండ్రి పని చేయుట నా కర్తవ్యం అన్నారు. మనము క్రీస్తు కోరిన పనిచేయుట మన కర్తవ్యంగా భావించి కృషి చేయాలి. అదే ఆహారమై యుండాలి. దేవుని రాజ్యాన్ని నీతిని వెదకాలి. మిగిలినవన్నీ సమకూర్చు దేవుడు మనకున్నాడు

(మత్తయి 6:37). పసిపిల్ల తల్లిపాలకై తపించిన రీతిగా విశ్వాసి దేవునితో అతి సన్నిహితంగా జీవిస్తూలోతైన ఆత్మీయానుభవాలకై కాంక్షించాలి.

## దేవునిగురి మనపట్ల ఏమి?

- దేవునితో సన్నిహిత సహచర్యము కావాలి
- తాజా ఆత్మీయ అభిషేకం కావాలి
- క్రీస్తుకు ప్రథమ స్థానాన్నివ్వాలి

"ఆసక్తి విషయము మాంద్యులు కాక ఆత్మయందు తీవ్రతగలవారై ప్రభువును సేవించుడి (రోమా 12:11).. విశ్వాసముతో నిలిచి, గర్వింపక దేవునికి భయపడాలి. మిల్లరు జీవితానుభవాలు, ప్రభువు బయలుపరిచిన అనేక వాక్యధ్యానాలు ప్రతివిశ్వాసికి మేల్కొలుపు కావాలి. ఏడు దీపస్థంభముల మధ్య ఏడాత్మల అత్మీయానుభవాలని అనుభవంలోకి తేవాలి. ఏడు దీపాల దర్శనంలో జకర్యా అనుభవాలని ధ్యానించగా అద్భుత అర్థాలు గోచరిస్తాయి.

"లోకమంతా సంచారము చేయు యెహోవా యొక్క నేత్రములు జెరుబ్బాబెలు చేతిలో గుండు నూలుండుట చూచి సంతోషించును" (జెకర్యా 4:10). ఏడు నేత్రములు ఏడు ఆత్మలు జ్ఞానము, వివేకము, ఆలోచన, బలము, తెలివి, భయభక్తులు వీటికి పునాదియైన ఆధారమైన కేంద్రముగా గల ప్రధానపైపు క్రీస్తు అద్భుత సన్నిధి ద్వారా తాజా ఆత్మీయ అభిషేకాన్ని పొంది ఆ ఏడు దీపాలు నిత్యము వెలుగుచుండునట్లు మనలో ఈ ఆత్మీయ భావాలు నిత్యం ప్రజ్వలిల్లాలి. ఈ అనుభవాలన్నీ మిల్లరు గారికి దూత ద్వారా స్పష్టంగా తెలియజేసి చదవరులంతా ఆత్మీయ మేలు పొందాలనే మిల్లరుగారి ప్రధాన ధేయం.

వడ్రంగివాడే గుండునూలు గోడల నిర్మాణంలో వంకరలు రానీయక జాగ్రత్త పడుటకు వాడు పరికరము. జెరుబ్బాబేలు గవర్నమెంటును సూచిస్తుంది. దేవుని రాజ్యం గూర్చి దేవుని చిత్తం నెరవేరాలంటే ప్రతి వ్యక్తి పరలోక రాజ్యం చేరు నియమాలు పాటించాలి. క్రీస్తు ఈ లోకానికి వచ్చిన ప్రత్యేక పని, "వారియందు నేనును, నాయందు నీవును ఉండుట వలన వారు సంపూర్ణులుగా చేయబడి యేకముగా ఉన్నందున నీవు నన్ను పంపితివనియు నీవునన్ను ప్రేమించినట్లే వారిని ప్రేమించినవనియు లోకము తెలిసికొనునట్లు నాకు అనుగ్రహించిన మహిమను వారికి ఇచ్చితిని" (యోహాను 17:23).

"జెరుబ్బాబెలు చేతులు పునాది వేసియున్నవి అతని చేతులు ముగిస్తాయి. యెహోవా నన్ను పంపాడని తెలిసికుంటావు (జకర్యా 4:9-14). ఆరంభించినది ముగించగలవాడు సమర్థుడు. సువర్ణ దీపస్థంభము ఇరుప్రక్కల ఒలీవ తైలమును కుమ్మరించు వారు సర్వలోకనాధుడగు యెహోవా యొద్ద నిలవబడుచు తైలము పోయువారైయున్నారు. ఈ అనుభవాలను గ్రహించు ఆత్మీయ అనుభవాలు ప్రభువు నేర్పగలరని మిల్లరు తెలిపారు.

నా పరిశుద్ధతైలముతో అతనిని అభిషేకించుయున్నాను. నా చెయ్యి ఎడతెగక అతనికితోడై యుండును. నా బాహుబలము అతనిని బలపరచును (కీర్తనలు 89:20). ఏడు ఆత్మీయ అనుభవాలను గ్రహించి చదవరులెల్లరికీ దేవుని కృప తోడుగా ఉండాలని మిల్లరు కోరిక.

ప్రియ చదువరీ,

నీ జీవితాన్ని ప్రియ క్రీస్తు పాదాల చెంత సమర్పించుటకు సంసిద్ధామా? ఏడు ఆత్మలైన దైవసన్నిది, జ్ఞానము, వివేకము, ఆలోచన, బలము, తెలివి, దేవునిపట్ల భయభక్తులు మన అనుదిన జీవితంలో ప్రధానాంశాలు కావాలి. ఈ ఆత్మీయాభిషేక అనుభవాలు ఎడతెగక పారు నది ప్రవాహంగా ప్రవహిస్తూ క్రీస్తు కోరిన పరలోక రాజ్యవారసులుగా భూలోకంలో సంసిద్ధులు కావాలనే

క్రీస్తు కొందరి విశ్వాసులకు గొప్ప దర్శనాల ద్వారా చివరకు మిల్లరు గారిని ఎన్నుకొని వివరించిన ఆత్మీయపాఠాలు. ఆత్మీయ మేలుకొల్పు కావాలి.

## ప్రార్థన

*ప్రభూ, అవధులు లేని ఆత్మాభిషేకం నాకు కావాలి. అసాధారణ కార్యాలు సాధ్యమగు అద్భుత కార్యాలు సాధించు అనుగ్రహమివ్వండి. నాలో నీ శక్తిని, నీ ముఖ కాంతిని చూడగలిగి అనేకులు నిన్ను ఘనపర్చునట్లు కృప చూపండి. పరలోక బ్లూప్రింటునిచ్చారు. మా జీవిత యాత్రలో నీవే గురిగా నుండి నా చేయి పట్టి నడిపించండి. యేసు నామమున ప్రార్థిస్తున్నాను ఆమెన్.*

*అద్భుతకరుడు నా యేసు, వేదము తెలిపింది అనుభవం నేర్పింది, ఆశ్చర్య కరుడు నా యేసు, హల్లెలూయా!*

ఈ పుస్తకాన్ని రచయిత సోదరి గ్రేస్ విజయగారు తన పెద్దకుమారుణ్ణి కోల్పోయిన పుట్టెడు దుఃఖములో వుండి కూడ సిద్ధపరచడం ఎంతో ప్రశంసనీయం.

"ఏడు ఆత్మలు' అనే ఈ శ్రేష్ఠమైన ఆధ్యాత్మిక గ్రంథం శ్రీమతి గ్రేస్ విజయగారి మరో అద్భుత రచన.




క్రీస్తునందు ప్రియులు శ్రీ సుందరరావు గారు, శ్రీమతి గ్రేస్ విజయగారు ఆయా ప్రాంతాలు, సంఘాలు పర్యటిస్తూ ప్రభువు సేవలో సమయాన్ని వెచ్చిస్తున్నారు. శీమతి గ్రేస్ విజయగారి కలం నుండి వెలువడిన పదకొండవ పుస్తకమిది.

పాప బంధకాలనుండి విడిపించబడిన ఒక వ్యక్తి ఇచ్చే సాక్ష్యం ఎంతో ప్రభావం కలిగి వుంటుంది. బాప్తీస్మమిచ్చు యోహాను గూర్చి చెబుతూ ప్రభువు ఇలా అన్నాడు - అతడు సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చెను. నేను మనుష్యుల వలన సాక్ష్యమంగీకరించను గాని మీరు రక్షింపబడవలెనని ఈ మాటలు చెబుతున్నాను. ఒక వ్యక్తిని మనం అతనితో వాదము పెట్టుకోవడం వలన రక్షించలేము గాని సాక్ష్యమిచ్చుట వలన రక్షించగలం. మిల్లర్ సేవలో జరిగిన అద్భుతములు ఆశ్చర్యకార్యములు చదువుచుండగా మీరు దేవుని కార్యములను గూర్చి సాక్ష్యమిచ్చుటకు ప్రేరేపించబడతారు.

ఈ పుస్తకం అనేకులకు రక్షణార్థముగా ప్రభువు చేయాలని ప్రార్థిస్తున్నాను. రచయిత సోదరి గ్రేస్ విజయగారి కలంనుడి మరెన్నో అద్భుత రచనలు వెలువడాలని ప్రార్థిద్దాం. దైవాశీస్సులు

డా॥ దేవసహాయం దండల
ఎడిటర్, స్పందన
విజయవాడ